# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 30 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 232 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:05 PM. దిన ఆనందాది యోగము : మిత్ర యోగము, ఫలితము: మిత్రుల వలన లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నుమాయిష్ ప్రారంభం వాయిదా..!

నుమాయిష్‌కు జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి కలిగి ఉండగా, ప్రతి సంవత్సరం దాదాపు 25 లక్షల మంది సందర్శకులు దీనిని సందర్శిస్తారు. పలు పారిశ్రామిక ఉత్పత్తులతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల స్టాళ్లు, ఫుడ్ కోర్టులు, సందర్శకులను ఆకట్టుకునేందుకు అమ్యూజ్‌మెంట్ పార్క్ వంటి అనేక ప్రత్యేక ఆకర్షణలు

మిగతా1 2లో..

## హెచ్1బీ వీసాలకు నేనెప్పుడూ అనుకూలమే

**అమెరికా ప్రెసిడెంట్ ఎలక్ట్ డొనాల్డ్ ట్రంప్**

హెచ్1బీ వీసాల విస్తరణపై అమెరికా ప్రెసిడెంట్ ఎలక్ట్ డొనాల్డ్ ట్రంప్ వైఖరి మారింది. గతంలో హెచ్1బీ వీసా ప్రోగ్రామ్‌ను వ్యతిరేకించిన ట్రంప్, తాజాగా దానికి మద్దతు ప్రకటించారు. హెచ్1బీ వీసా విస్తరణను ఒక

మిగతా 2లో..

# దక్షిణ కొరియాలో భారీ విమాన ప్రమాదం

**కూలిపోయిన జెజు ఎయిర్ ఎయిర్ లైన్స్ విమానం**

- ప్రాణాలు కోల్పోయిన 179 మంది
- ప్రమాద సమయంలో విమానం మొత్తం 181 మంది..
- ఘటనపై పలు అనుమానాలు!!
- సౌత్ కొరియా ఫ్లైట్ క్రాష్ – గేర్ ఫెయిల్ అయ్యిందా?
- నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగిందా?



దక్షిణ కొరియా ముయాన్‌లో జెజు ఎయిర్‌లైన్స్‌కు చెందిన 7%జ%2216 విమానం ఘోర ప్రమాదానికి గురైంది. ఘటనా సమయంలో విమానంలో మొత్తం 181 మంది ఉండగా, ఇద్దరు విమాన సిబ్బంది మినహా మిగిలిన 179 మంది ప్రాణాలు కోల్పోయారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. విమానాశ్రయంలోని రన్‌వేపై ల్యాండ్ అవుతుండగా ముందు ల్యాండింగ్ గేర్‌లో సాంకేతిక సమస్య తలెత్తి చక్రం తెరుచుకోలేదు. దీంతో రన్‌వేపై విమానం రాసుకుంటూ వెళ్లి ముందున్న కాంక్రీటు గోడను బలంగా ఢీకొంది. దీనితో ఇంధనం ఒక్కసారిగా మండి పేలుడు సంభవించి భారీగా మంటలు వ్యాపించాయి. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడకు చేరుకున్న 32 అగ్ని మాపక ట్రక్కులు, హెలికాప్టర్లు మంటలను అదుపుచేశాయి. ప్రమాదంలో విమానం మొత్తం కాలిపోగా, ఇద్దరు విమాన సిబ్బంది మినహా మిగతా అందరూ చనిపోయినట్లు దక్షిణ కొరియా ప్రభుత్వం తెలిపింది. ప్రమాదానికి ముందు కూడా ఒకసారి విమానాన్ని ల్యాండ్ చేసేందుకు పైలట్ యత్నించి విఫలమైనట్లు విమానాశ్రయం అధికారులు తెలిపారు. రెండో ప్రయత్నంలో ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతానికి ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానాల రాకపోకలను రద్దు చేసినట్లు తెలిపారు. విమానం నేలపైకి దిగే సమయంలో ల్యాండింగ్ గేర్, టైర్లు ఫెయిల్ అయ్యాయని కొందరు, పక్షిని ఢీకొనడం మిగతా 2లో..



# మాట ఇచ్చాం..

## సంక్రాంతికే రైతు భరోసా

- మంత్రి వర్గం సబ్ కమిటీ సమావేశంలో తీర్మానం
- ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఆపేదిలేదు
- రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



రైతు భరోసా కోసం తెలంగాణ రైతాంగం ఎదురు చూస్తున్న వేళ సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సంక్రాంతి తర్వాత నిధులను జమ చేస్తామని ప్రకటించారు. దీనిపై కొంత వివాదం నడిచిన నేపథ్యంలో ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి అనే అంశాలపై నలుగురు మంత్రులతో సబ్‌కమిటీని ఏర్పాటు చేశారు. సచివాలయంలో రైతు భరోసాపై మంత్రుల సబ్‌కమిటీ నేడు సమావేశమయ్యింది. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చేందుకు కట్టుబడి ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం ముందుకు వెళ్తున్నాం అని పేర్కొన్నారు. సమావేశంలో

మిగతా 2లో..

## ఉమ్మడి మెదక్ జిల్లాలో విషాదం..

**ఒకే రోజు ఇద్దరు కానిస్టేబుల్స్ ఆత్మహత్య**

ఉమ్మడి మెదక్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఒకే రోజు ఇద్దరు కానిస్టేబుల్స్ ఆత్మహత్య చేసుకోవడం అందర్నీ కలచివేసింది. ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్లు ఒకే రోజు ఆత్మహత్య చేసుకోవడంతో జిల్లా వ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళ్తే సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాలకుంట కాలనీలో ఏఆర్ కానిస్టేబుల్ బాలకృష్ణ ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలకలం రేపింది.

మిగతా 12లో..





# అరికట్టుతాం

## డ్రగ్స్ లేని తెలంగాణ సాధనే లక్ష్యం

- ఈ ఏడాది కేసుల నమోదు పెరిగింది
- శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి
- 2,34,158 కేసులు నమోదు
- కొత్త నేర చట్టాల అమలుకై పోలీసులకు శిక్షణ
- డిజిటల్ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ
- వార్షిక క్రైమ్ రిపోర్ట్ విడుదల చేసిన డీజీపీ జితేందర్



తెలంగాణలో గతేడాదితో పోలిస్తే ఈసారి 9.87 శాతం కేసులు పెరిగాయని.. 2,34,158 కేసులు నమోదైనట్లు రాష్ట్ర డీజీపీ జితేందర్ తెలిపారు. డ్రగ్స్ లేని తెలంగాణ సాధనే పోలీస్ శాఖ లక్ష్యమని అన్నారు. హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో నేర వార్షిక నివేదికను విడుదల చేశారు. ఈ ఏడాది శాంతి భద్రతలు బాగున్నాయని.. ఒకటి రెండు ఘటనలు మినహా పూర్తి అదుపులో ఉన్నట్లు చెప్పారు. 'కొత్త నేర చట్టాల అమలు కోసం పోలీసులకు శిక్షణ ఇచ్చాం. డిజిటల్ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఈ ఏడాది 33,618 సైబర్ క్రైమ్ కేసులు నమోదు చేశాం. 703 చోరీ, 1525 కిడ్నాప్, 58 దోపిడీ, 856 హత్య, 2,945 అత్యాచారాల కేసులు నమోదు చేశాం. డయల్ 100కు 16,92,173 ఫిర్యాదులు వచ్చాయి. కొత్త చట్టం వచ్చిన తర్వాత 85,190 కేసులను నమోదు చేశాం. కొత్త చట్టం ప్రకారం సైబరాబాద్ పరిధిలో 15,360, మిగతా 2లో..



## తెలంగాణలో టీడీపీ బలోపేతానికి బాబు ప్లాన్

### ప్రశాంత్ కిషోర్, రాబిన్ శర్మ రోడ్ మ్యాప్ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు అడుగులు

తెలుగుదేశం పార్టీ తెలంగాణపై దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. తెలంగాణలో పార్టీ బలోపేతం కోసం యాక్షన్ ప్లాన్ రెడీ చేసే బాధ్యతను ప్రశాంత్ కిషోర్ తో పాటు షో టైమ్ కన్సల్టెన్సీకి చెందిన రాబిన్ శర్మకు అప్పగించినట్లుగా తెలుస్తోంది. ప్రశాంత్ కిషోర్ స్ట్రాటజిస్టుగా పని చేయడం లేదు. కానీ తన ఐడియాలు మాత్రం ఇస్తున్నారు. రాబిన్ శర్మ గత ఎన్నికల్లో టీడీపీ గెలవడానికి స్ట్రాటజిస్టుగా పని చేశారు. ఈ క్రమంలో వారు తెలంగాణలో చతికిలపడిన టీడీపీకి మళ్లీ ఊపిరి పోయడానికి రంగంలోకి దిగినట్లుగా తెలుస్తోంది. ఇటీవల చంద్రబాబు నివాసంలో పీకే, రాబిన్ శర్మ హైలెవల్ మీటింగ్ నిర్వహించినట్లుగా తెలుస్తోంది. చంద్రబాబు,లోకేష్‌లకు వారు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణలో టీడీపీ బలోపేతమయ్యే మార్గాలపై పలు మార్గాలను చర్చించినట్లుగా తెలుస్తోంది. పలు వర్గాల్లో టీడీపీకి ఉన్న అభిప్రాయాలతో పాటు మళ్లీ టీడీపీ వస్తే తెలంగాణ సెంటిమెంట్ పెరుగుతుందా లేదా అన్న అంశాలపైనా సర్వే చేసినట్లుగా చెబుతున్నారు. ఆ ఫలితాల ఆధారంగా స్ట్రాటజీల్ని ఖరారు చేశారని అంటున్నారు. టీడీపీకి బలమైన నాయకత్వం ఉంటే.. పాత క్యాడర్ అంతా తిరిగి వస్తుందని..ఓటర్లు కూడా తిరిగి వచ్చే అవకాశాలు ఉన్నాయని వారిద్దరూ ప్రజెంటేషన్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

తెలుగుదేశం పార్టీ రివైవింగ్ ప్రోగ్రామ్ ను మహబూబ్ నగర్ నుంచి ప్రారంభించాలని పీకే, రాబిన్ శర్మ సూచించినట్లుగా తెలుస్తోంది. ఆ జిల్లా గతంలో తెలుగుదేసం పార్టీకి కంచుకోటలా ఉండేది. తెలంగాణ ఉద్యమం తర్వాత బలహీనపడింది. తర్వాత ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో క్యాడర్ అంతా చెల్లా చెదురు అయిపోయింది. వేర్వేరు పార్టీల్లో చేరిపోయారు. మహబూబ్ నగర్ నుంచి ప్రారంభించి.. గ్రేటర్, నల్లగొండ, ఖమ్మం , రంగారెడ్డి జిల్లాల్లో బలమైన ముద్ర వేయగలిగితే నిర్ణయాత్మక శక్తిగా మారవచ్చని అంచనా వేసినట్లుగా తెలుస్తోంది. అయితే పీకేతో పాటు రాబిన్ శర్మ పార్టీలో కొంత బలమున్న, గుర్తింపు ఉన్న నేతల్ని చేర్చుకోవాలని సూచించినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు రావాలనుకున్న వారు కాంగ్రెస్, బీజేపీల్లో ఇమడలేని వాళ్లను, పోరాడే తత్వం ఉన్న యువనేతల్ని ఆకర్షించి ముందుగా చేరికల్ని ప్రారంభించాలని సలహా ఇచ్చినట్లుగా తెలుస్తోంది. చేరికలు పెరిగితే తర్వాత పార్టీ కార్యక్రమాలను పెంచి ... ఆ తర్వాత ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేయాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. రాబోయే రోజుల్లో జమిలీ ఎన్నికలే జరుగుతాయి కాబట్టి టీడీపీని ఆంధ్రా పార్టీగా చేసే ప్రచారం అంత బలమైన ప్రభావం చూపదని అంచనా వేస్తున్నారు. మొత్తంగా తెలుగుదేశం పార్టీ చాలా సీరియస్ గానే తెలంగాణలో బలపడే ప్రయత్నం చేస్తోంది. ఇది తెలంగాణలో కొత్త రాజకీయ సమీకరణాలను తీసుకురానుంది.

## కేటీఆర్ పై కేసుతో బీజేపీకి, ప్రధానికి ఏం సంబంధం?

**తప్పు చేసిన వారిపై కేసులు పెడతారు**
**తెలంగాణకు పట్టిన దరిద్రం బీఆర్ఎస్**
**బీజేపీ ఎంపీ రఘునందన్ రావు విమర్శలు**

కేంద్రాన్ని ఎదిరించి ప్రశ్నిస్తే బీజేపీ కేసులు పెడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించడం పట్ల బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో స్పందించారు. కేటీఆర్ పై కేసుతో

మిగతా 2లో..

## తెలుగు సినిమాకు అక్కినేని ఎనలేని కృషి

**'మన్ కీ బాత్'లో అక్కినేని నాగేశ్వరరావుపై మోదీ ప్రశంసలు**
**పలు భాషలకు చెందిన సినీ ప్రముఖుల పేర్ల ప్రస్తావన**

ఈ ఏడాది చివరి 'మన్ కీ బాత్' లో ప్రధాని నరేంద్ర మోదీ దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు పేరును ప్రస్తావించారు. తెలుగు సినిమాకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. తన సినిమాలలో భారతీయ సంప్రదాయాలు, విలువలను చూపిస్తూ టాలీవుడ్ ను మరో స్థాయికి తీసుకెళ్లారని

మిగతా 2లో..

## ఒకరో, ఇద్దరో జైలుకు వెళతారు

**తండ్రీకొడుకులు ఇద్దరినీ ఇరికించేందుకే హరీశ్ రావు సిట్ కోరారు**
**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యా**

ఓఆర్ఆర్ టోల్ లీజు అంశంలో కేసీఆర్, కేటీఆర్ లను ఇరికించేందుకే హరీశ్ రావు అసెంబ్లీలో సిట్ కోరారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. మామ మీద కోపంతోనూ, బావమరిది మీద కోపంతోనో హరీశ్ రావు విచారణ కోరారని, సీఎం విచారణకు ఆదేశించారని వివరించారు. ఓఆర్ఆర్ అమ్ముకున్న వాళ్లపై విచారణకు జరుగుతుందని వెల్లడించారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం ఓఆర్ఆర్ ను రూ.7 వేల కోట్లకు అమ్ముకుందని ఆరోపించారు. ఇప్పటికే ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసు నడుస్తోందని... ఇందులో ఒకరో, ఇద్దరో జైలుకు వెళతారని, ఓఆర్ఆర్ వ్యవహారంలోనూ జైలుకెళ్లడం ఖాయమని అన్నారు. కాగా ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం నిర్మాణానికి టెండర్ల ప్రక్రియకు కేంద్రం ప్రకటన చేయడం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఆర్ఆర్ఆర్ పనులకు కీలక ముందడుగు పడడంతో... మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రత్యేకంగా ఫోన్ చేసి మాట్లాడారు. అందుకు కోమటిరెడ్డి బదులిస్తూ... మీ చొరవ, కృషి, సహకారం, సలహాలతోనే ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పట్టాలెక్కిందని రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. 2017లో ఆగిపోయిన ప్రాజెక్టు... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే మీ సహకారం వల్ల తిరిగి ప్రారంభమైందని కొనియాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంపాదకీయం

## ఆర్థిక విధానాలపై మన్మోహన్‌ది చెరగని ముద్ర

భారత ఆర్థిక విధానాలపై మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేశారు. ఆర్బీఐ గవర్నర్‌గా, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలతో ఆధునిక ప్రపంచంలో భారత్‌ను ఒక బలమైన ఆర్థిక శక్తిగా నిలబడేలా చేశారు. సమయం వచ్చినప్పుడు ఏ శక్తీ ఆపలేదు. ప్రపచంలో భారత్ కీలక ఆర్థిక శక్తిగా అవతరించడం అన్నది అలాంటి ఆలోచనే అని నేనీ సభకు చెప్పాలనుకుంటున్నా అంటూ 1991లో కేంద్ర ఆర్థిక మంత్రిగా తొలి బడ్జెట్ ప్రసంగంలో ఆయన చేసిన వ్యాఖ్యలు బాగా ప్రాచుర్యం పొందాయి. ఆర్థిక వ్యవస్థను సరళీకరించి భారతదేశం ప్రపంచంలోనే ఆర్థిక సూపర్ పవర్‌గా మారడానికి మార్గం సుగమం చేసిన మన్మోహన్ సింగ్ మన పీవీ నరసింహా రావు చెక్కిన శిల్పమే. విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా మన్మోహన్ తనదైన ముద్ర వేశారు. ఆర్థిక రంగంలో ఆయన అనుభవం, జ్ఞానంతో ఎన్నో గొప్ప అవకాశాలు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి. 1991లో దేశం కఠినమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా ఎన్నికైన పీవీ నరసింహారావు ఆర్బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్ సింగ్‌కు అనూహ్యంగా తన క్యాబినెట్‌లో చోటు కల్పించి ఆర్థిక మంత్రిని చేశారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేసే కీలక బాధ్యతను అప్పగించారు. ఈ సమయంలోనే దేశంలో ఆర్థిక సంస్కరణలకు, సరళతర విధానాలకు మన్మోహన్ సింగ్ శ్రీకారం చుట్టారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపించారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. 1992లో పీవీ, మన్మోహన్‌సింగ్ కలిసి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయని ఆర్థిక రంగ నిపుణలు చెబుతుంటారు. 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు మన్మోహన్ సింగ్. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం–అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు మన్మోహన్ సింగ్. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు. ప్రముఖ ఆర్థికవేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల అగ్రరాజ్యం అమెరికా సంతాపం వ్యక్తం చేసింది. యూఎస్–భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేయడంలో మన్మోహన్ సింగ్ గ్రేట్ ఛాంపియన్ అని కొనియాడింది. ఈ మేరకు యునైటెడ్ స్టేట్స్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు దశాబ్దాలలో భారత్, అమెరికా మధ్య అధునాతన సంబంధానికి పునాది వేయడంలో డాక్టర్ సింగ్ సహకారాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 'మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించినందుకు భారతదేశ ప్రజలకు యునైటెడ్ స్టేట్స్ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తోంది. యూఎస్--భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపర్చిన వారిలో మన్మోహన్ సింగ్ ఒకరు. భారత దేశ అభివృద్ధికి ఆయన గొప్ప పునాదులు వేశారు. యుఎస్–ఇండియా పౌర అణు సహకార ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ కీలకంగా వ్యవహరించారు. ఈ ఒప్పందం భారత్ అమెరికాల మధ్య బంధాన్ని మరింత దృఢంగా చేసింది. ఆర్థిక సంస్కరణలతో భారత వేగవంతమైన ఆర్థిక వృద్ధికి దోహదపడిన మన్మోహన్ సింగ్ ఎప్పటికి గుర్తు ఉండిపోతారు. ఇండియా, యునైటెడ్ స్టేట్స్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం కోసం కృషి చేసిన మన్మోహన్ సింగ్ అంకితభావాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాం' అని పేర్కొన్నారు. సరికొత్త ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశ, దశ చూపిన ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను ఈ చరిత్ర ఎన్నటికీ గుర్తుంచుకుంటుంది. ఇక, ఆయన హయాంలో అమెరికాతో జరిగిన అణుఒప్పందం పెను సంచలనమే..! కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సహా సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత వచ్చినా దానిపై ఆయన (ఓజీనిపనీరజీని ఘాతినిణర) ధైర్యంగా ముందుకెళ్లారు. తన మైనార్టీ ప్రభుత్వానికి వామపక్షాలు మద్దతు ఉపసంహరించుకొని హెచ్చరికలు జారీ చేసినా వెరవకుండా 2008లో అగ్రరాజ్యంతో అణుఒప్పందం చేసుకున్నారు. అందుకేనేమో.. నాటి అమెరికా అధ్యక్షుడు ఒబామా కు ఈయనంటే ప్రత్యేక అభిమానం. ఈ ఒప్పందం కుదిరిన రెండేళ్ల తర్వాత కెనడాలోని టొరంటో వేదికగా జీ20 సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఒబామా మాట్లాడుతూ మన్మోహన్‌పై ప్రశంసలు కురిపించారు. 'ప్రధాని చెబితే ప్రజలు తప్పకుండా వింటారనే మాటను మీరు నిజం చేశారని ఈ వేదికపై నుంచి నేను బలంగా చెబుతున్నా' అని ప్రశంసించారు. ఆ తర్వాత తాను రాసిన 'ఏ ప్రామిస్డ్ ల్యాండ్' పుస్తకంలోనూ మన్మోహన్ గురించి ఒబామా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన అసాధారణ ప్రతిభ కలిగిన నిజాయతీపరుడు అని అభివర్ణించారు. భారత ప్రజల శ్రేయస్సు, ఆర్థిక సంస్కరణల కోసం ఆయన నిబద్ధతతో పనిచేశారని ప్రశంసించారు. తన సంస్కరణ లతో ఎంతోమందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారన్నారు. తెలివైన, ఆలోచనాత్మక మైన, కపటం లేని నిజాయతీతో కూడిన వ్యక్తిత్వం మన్మోహన్ సొంతమని కొనియాడారు. 1998లో భారత్ పోఖ్రాన్ 2 అణుపరీక్షలు నిర్వహించింది. దీనిపై అప్పట్లో అగ్రరాజ్యం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ మనపై పాక్షిక ఆంక్షలు విధించింది. అయితే, అమెరికాతో మన్మోహన్ చేసుకున్న అణుఒప్పందం తర్వాత భారత్‌పై ఉన్న ఈ ఆంక్షలు తొలగిపోయాయి.

### కేటీఆర్ పై కేసుతో బీజేపీకి, ప్రధానికి ఏం సంబంధం?

మొదటిపేజీ తరువాయి..

బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధం? అని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిపై పోలీసులు కేసులు పెడతారని, కోర్టు ముందు నిలబెడతారని... ఇందులో కేంద్రం పాత్ర ఏముంటుందని అన్నారు. కేసులతో భయపెట్టాలని తాము అనుకుంటే మొదట కేసీఆర్ నే ఎత్తుకెళ్లేవాళ్లమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు చచ్చిన పాముల వంటివారని, ఉనికిని చాటుకోవడానికే కేటీఆర్, కవిత, హరీశ్ రావు వంటి వారు ఎక్కడో ఓ చోట మాట్లాడుతుంటారని విమర్శించారు. కవిత ఓ మహిళ కాబట్టి సరిపోయిందని, లేకపోతే ఆమె చేసిన వ్యాఖ్యలకు తన సమాధానం మరోలా ఉండేదని రఘునందన్ రావు స్పష్టం చేశారు.మరీ అంత ఎగిరిపడొద్దు... జనాలు ఇప్పటికే ఓసారి బండకేసి కొట్టారు... ఇంకా ఎగిరిపడితే మళ్లీ బండకేసి కొడతారు అని వ్యాఖ్యానించారు. తెలంగాణకు పట్టిన దరిద్రం బీఆర్ఎస్ అని విమర్శించారు.





# మాట ఇచ్చాం..


మొదటిపేజీ తరువాయి..

భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.రానున్న యాసంగి పంటకు రైతు భరోసా అందించేందుకు ఖరారు చేయాల్సిన విధి విధానాలపై రెండు గంటల పాటు మంత్రులు పలు విషయాలపై చర్చించారు. పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు రైతు భరోసా అందించిన తీరు, కేబినెట్ సబ్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించిన క్రమంలో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, అధికారులు సేకరించిన సమాచారం పైన మంత్రులు కసరత్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72,659 కోట్లు కేటాయించామన్నారు. రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద రెండు నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్ల నగదును రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతుల సంక్షేమానికి కృషి చేసేందుకు వ్యవసాయ కమిషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించిన రైతు వేదికలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైతు వేదికలను ఆధునికీకరించేందుకు ప్రభుత్వం రైతు నేస్తం అనే కార్యక్రమాన్ని చేపట్టిందని, రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేసి రైతు సమస్యలను పరిష్కరించేందుకు దోహదపడుతుందని అన్నారు. 110 రైతు వేదికల్లో నాలుగు కోట్లకు పైగా నిధులు వెచ్చించి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 2024–25 లో రాష్ట్రంలో లక్ష ఎకరాల పామ్ ఆయిల్ సాగును చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. 2023–24 ఏడాదికి గాను పామ్ ఆయిల్ సాగు పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ. 80.10 కోట్లు విడుదల చేయగా రాష్ట్ర వాటా కలుపుకొని మొత్తం రూ. 133.5 కోట్లు విడుదల చేసినట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసే సన్నధాన్యానికి ప్రతి క్వింటాకు రూ.500 బోనస్‌గా చెల్లిస్తుందన్నారు. . అయితే, రైతు భరోసా విధి విధానాలపై మరోసారి భేటీ కావాలని సబ్ కమిటీ నిర్ణయించింది. సాగుభూమికే రైతు భరోసా ఇవ్వాలనే యోచనలో ఉన్న ప్రభుత్వం ఎన్ని ఎకరాల వరకూ అమలు చేయాలనే దానిపై ఓ స్పష్టతకు ఇంకా రానట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మరోసారి భేటీ అయ్యి చర్చించనుంది. అటు.. ట్యాక్స్ పేయర్స్, ప్రభుత్వ ఉద్యోగులను రైతు భరోసాకు అనర్హులుగా ప్రకటించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది. గూగుల్ డేటా, శాటిలైట్ ఆధారంగా సాగు విస్తీర్ణం లెక్కించేందుకు పలు కంపెనీల నుంచి సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

# దక్షిణ కొరియాలో భారీ విమాన ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

వల్లే ప్రమాదం జరిగి ఉండొచ్చని మరికొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అందుకు బలం ల్యాండింగ్ విఫలం కావడం వల్ల పైలట్ క్రాష్ ల్యాండింగ్‌కు ప్రయత్నించారు. విమానాన్ని అంతకు చక్కర్లు కొట్టలేదని మరొకరు ప్రశ్నించారు.కాగా ఇంజిన్‌ను పక్షి ఢీకొనడం, వాతావరణ పరిస్థితులు



చేకూర్చేలా విమానం ల్యాండింగ్ యత్నించే సమయంలో ఓ ఇంజిన్ నుంచి ఒక్కసారిగా నిప్పులు బయటకు వచ్చిన దృశ్యాలను సోషల్ మీడియాలో ప్రత్యక్షం అయ్యాయి. విమానం ల్యాండింగ్ గేర్ వైఫల్యం కారణంగా, బెల్లీ ల్యాండింగ్ చేసేందుకు పైలట్ ప్రయత్నించినట్లు వీడియోల్లో కనిపిస్తోంది. విమానం పొట్ట భాగం రన్‌వేపై ఉంది. దీంతో ల్యాండింగ్ గేర్‌లో సాంకేతిక లోపం కారణంగా తెరుచుకోకపోవడం వల్ల పైలట్ ఆ విధంగా చేసినట్లు తెలుస్తోంది. అయితే యోన్ హాప్ నివేదిక ప్రకారం, 'సాధారణ ముందే పక్షి ఢీకొని ఉండొచ్చు. పక్షి ఢీకొన్న తర్వాతే ఒకదాని తర్వాత ఒకటి సాంకేతిక సమస్యలు తలెత్తినట్లు తెలుస్తోంది. ల్యాండింగ్ గేర్ వైఫల్యం, బెల్లీ ల్యాండింగ్ ప్రమాదానికి కారణమయ్యాయి. విమానం ల్యాండింగ్ గేర్, టైర్లు వంటివి యాక్టివేట్ కాలేదు'అయితే పలువురు నెటిజన్లు విమానాశ్రయ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 3 కిమీ కంటే తక్కువ పొడవు ఉన్న రన్‌వేపై బెల్లీ ల్యాండింగ్ జరిగితే, అగ్నిమాపక సిబ్బంది ఎందుకు పొజిషన్ తీసుకోలేదని ప్రశ్నించారు. విమానం బెల్లీ ల్యాండింగ్‌కు ప్రయత్నించే ముందు ఎలాంటి కారణంగా విమాన ప్రమాదం జరిగి ఉండొచ్చని దక్షిణ కొరియా ఫైర్ చీఫ్ లీ జియోంగ్ హైయూన్ తెలిపారు. ఉమ్మడి విచారణ తర్వాత ప్రమాదానికి గల కచ్చితమైన కారణాన్ని వెల్లడిస్తామని పేర్కొన్నారు. మరోవైపు, జరిగిన ప్రమాదానికి థాయ్ లాండ్‌కు చెందిన జేజు ఎయిర్ సంస్థ క్షమాపణలు తెలిపింది. ప్రమాద నివారణకు తాము శక్తివంచన లేకుండా ప్రయత్నించినట్లు పేర్కొంది. బాధిత కుటుంబాలకు సాయం చేస్తామని వెల్లడించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రకటించింది.



### తెలుగు సినిమాకు అక్కినేని ఎనలేని కృషి


మొదటిపేజీ తరువాయి..

మరో స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసించారు. ప్రతి నెలా చివరి ఆదివారం ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమం నిర్వహిస్తారనే విషయం తెలిసిందే. తాజా ఎపిసోడ్ లో మోదీ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడారు. భారతీయ చలనచిత్ర రంగం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని అన్నారు.వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను తొలిసారిగా మన దేశంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని మోదీ పేర్కొన్నారు. ప్రధాని తన ప్రసంగంలో తెలుగుతో సహా పలు భాషలకు చెందిన సినీరంగ ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు. బాలీవుడ్ దర్శకుడు తపన్ సిన్హా సినిమాలు సమాజానికి కొత్త బాటలు వేశాయని పేర్కొన్నారు. రాజ్ కపూర్ తన సినిమాల ద్వారా భారతదేశంలోని సున్నితమైన అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారని కొనియాడారు.ఖూ

### నుమాయిష్ ప్రారంభం వాయిదా..!

మొదటిపేజీ తరువాయి..

అందుబాటులో ఉంటాయి. షెడ్యూల్ ప్రకారం జనవరి 1వ తేదీన ఈ నుమాయిష్ ప్రారంభమై.. 46 రోజుల



పాటు అంటే ఫిబ్రవరి 15వ తేదీ వరకు జరగాల్సి ఉంది. కానీ, ప్రస్తుతం వాయిదా పడింది.ఈ ఎగ్జిబిషన్ అంటే హైదరాబాద్ వాసులకు మాత్రమే కాదు.. జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో ఇక్కడకు వస్తుంటారు. ప్రజలకు నచ్చిన, అరుదైన వస్తువులు దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన కళాఖండాలు కూడా నుమాయిష్‌లో కొలువుదీరుతాయి. పలు పారిశ్రామిక ఉత్పత్తులతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల స్టాళ్లు, ఫుడ్ కోర్టులు, సందర్శకులను ఆకట్టుకునేందుకు అమ్యూజ్‌మెంట్ పార్క్ వంటి అనేక ప్రత్యేక ఆకర్షణలు అందుబాటులో ఉంటాయి. అయితే, ప్రతి సంవత్సరం ఈ నుమాయిష్ జనవరి 1న ప్రారంభమై 46 రోజుల పాటు, అంటే ఫిబ్రవరి 15 వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. కానీ, ఈ యేడు నుమాయిష్ ప్రారంభం వాయిదా పడింది.హైదరాబాద్‌లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరగాల్సిన అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) బుధవారం (జనవరి 1) ప్రారంభం కావాల్సి ఉంది. కానీ, ఈ కార్యక్రమాన్ని రెండు ఆలస్యంగా అంటే, జనవరి 3న ప్రారంభించనున్నారు. మాజీ ప్రధాని సంతాప దినాల కారణంగా జనవరి 3కు వాయిదా వేసింది. జనవరి 3 నుంచి ఫిబ్రవరి 15 వరకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో నుమాయిష్ జరుగనుంది. 84వ అల్ ఇండియా ఎగ్జిబిషన్ సొసైటీ, నుమాయిష్ కు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇక ముఖ్య అతిథిగా పాల్గొని నుమాయిష్ ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించనున్నట్టు సమాచారం.షెడ్యూల్ ప్రకారం, నుమాయిష్ జనవరి 1న ప్రారంభమై 46 రోజుల పాటు, అంటే ఫిబ్రవరి 15 వరకు జరగాల్సి ఉంది. పారిశ్రామిక ప్రదర్శన నిర్వహణలో ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షులు, మంత్రి శ్రీధర్ బాబు పర్యవేక్షణలో ఉపాధ్యక్షుడు నిరంజన్, కార్యదర్శి సురేందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి మోహన్, కోశాధికారి డాక్టర్ ప్రభాశంకర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దాదాపు 2500 స్టాళ్ల నిర్మాణానికి నిర్వాహకుల నుంచి దరఖాస్తులను స్వీకరించడంతో స్టాళ్ల కేటాయింపు చివరి దశకు చేరుకుంది.

### హెచ్1బీ వీసాలకు నేనెప్పుడూ అనుకూలమే

మొదటిపేజీ తరువాయి..

గొప్ప కార్యక్రమంగా అభివర్ణించిన ట్రంప్, ముందు నుంచి తాను దీనికి అనుకూలంగానే ఉన్నానని తెలిపినట్లు న్యూయార్క్ పోస్టు పేర్కొంది.తొలిసారి అధికారం చేపట్టినప్పుడు హెచ్1బీ వీసాలపై ఆంక్షలు విధించిన ట్రంప్, అవి దుర్వినియోగం అవుతున్నాయని అన్నారు. ఈ హెచ్1బీ వీసాల వల్ల అమెరికాపై ఆర్థిక ఒత్తిడి పెరుగుతోందని వ్యాఖ్యానించారు. అమెరికన్ కార్మికుల స్థానంలో విదేశీ ఉద్యోగులకు తక్కువ జీతం ఇస్తూ భర్తీ చేయడానికి కంపెనీలు హెచ్1బీ వీసాలను




సాధనంగా ఉపయోగిస్తున్నాయని విమర్శించారు. కోవిడ్–19 మహమ్మారి కారణంగా ఏర్పడిన ఆర్థిక సవాళ్లకు ప్రతిస్పందనగా 2020లో హెచ్1బీ వీసాల జారీపై మరింత కఠినతరమైన ఆంక్షలు కూడా విధించారు. అయితే హెచ్1బీ వీసాల విస్తరణపై ట్రంప్ మద్దతుదారుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎలాన్ మస్క్, భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి చట్టబద్ధమైన వలసలకు మద్దతు ఇస్తుండగా, రిపబ్లికన్ పార్టీలోని మరికొందరు అమెరికా ఫస్ట్ కే జైకొడుతున్నారు.భారత్ వంటి దేశాల నుంచి నిపుణులైన వారిని నియమించుకోవడాన్ని పూర్తిగా ఆపేయాలంటూ మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్–మగాకు మద్దతిస్తున్న నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి చర్యలు అమెరికా ఫస్ట్ లక్ష్యాన్ని పక్కదారి పట్టిస్తాయని వారు వాదిస్తున్నారు. ఇమిగ్రేషన్ విధానాల వల్లే అమెరికన్లకు అవకాశాల్లేకుండా పోతున్నాయని ఆరోపిస్తున్నారు. ట్రంప్‌నకు అత్యంత నమ్మకమైన మద్దతుదారులైన లూమర్, ఆన్ కౌల్టర్, మాజీ కాంగ్రెస్ సభ్యుడు మాట్ గేట్జ్ వంటి నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఎలాన్ మస్క్, రామస్వామి అమెరికన్ కార్మికులను అణగదొక్కారని ఆరోపించారు. రిపబ్లికన్ పార్టీలోని కీలక నేత నిక్కీ హేలీ సైతం వివేక్ రామస్వామి వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండించారు. అమెరికన్లకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అమెరికా సంస్కృతిలో ఎటువంటి లోపం లేదని అన్నారు.

# సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను చర్చలకు పిలవాలి

## - మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు రఘునాథ్

నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):

నస్పూర్ కలెక్టరేట్ ముందు నిరావధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను చర్చలకు పిలువకపోతే బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్లను ముట్టడిస్తాం అని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ అన్నారు. ఆదివారం జిల్లా



కలెక్టర్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు గత 20 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఉద్యోగులకు సంఘీభావం తెలుపడం జరిగింది. 20 రోజులుగా ఎస్ఎస్ఏ ఉద్యుగులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం కనీసం చర్చలకు పిలవకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనం అదే విధంగా జిల్లాలో ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలు ఇప్పటి వరకు ఎందుకు ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం లేదని రఘునాథ్ ప్రశ్నించారు. ఉద్యోగులను రెండు రోజుల్లో చర్చలకు పిలువకపోతే బీజేపీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల కలెక్టరేట్లను ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల కృష్ణ మూర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, సత్రం రమేష్, బేతు రవి, గడ్డం స్వామి రెడ్డి, కిషోర్, వంశీ, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: జన్నారం ఎస్ఐ

జన్నారం,డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)

నేరాల నియంత్రణకు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జన్నారం మండల ఎస్ఐ రాజ వర్ధన్ కోరారు.



ఆదివారం జన్నారం మండలం ఇందన్పల్లిలో దుకాణదారులకు, ఆటో డ్రైవర్లకు, ప్రజలకు సీసీ కెమెరాల ఉపయోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో విపిఓ శ్రీనివాస్, దుకాణదారులు, డ్రైవర్లు ఉన్నారు.

# ఇంటింటా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పాల్గొన్న నాయకులు..

బెల్లంపల్లి, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి)



బెల్లంపల్లి ఏమ్మెల్యే గడ్డం వినోద్ నాయకత్వం లో 31 వ వార్డులో అధికారులు చేపడుతున్న ఇందిరమ్మ సర్వే కు ప్రజలు సహకరించి పూర్తి వివరాలు అందచేయాలనీ కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అందరికి ప్రభుత్వ పథకాలు అందచేస్తారని అన్నారు...ఎన్నికల మేనిపోస్టులో ఇచ్చిన ఆరు పథకాల హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి అడుగు వేసిందని,అందులో భాగంగా ఇంటింట చేపడుతున్న ఇందిరమ్మ సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ యువజన ప్రధానకార్యదర్శి బుకాల రంజిత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు లెంకల సన్నియాదవ్, ప్రతి ఒక్కరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సర్వేలో వార్డు ప్రజలు నల్మల శ్రీనివాస్,శ్రీకాంత్,మురళి పాల్గొన్నారు.

# యూట్యూబర్ల సమావేశం.

నిర్మల్ అర్బన్ డిసెంబర్ 29 ( ప్రజాజ్యోతి )

యూట్యూబర్ల సమావేశం ఆదివారం నిర్మల్ పట్టణంలోని %చీ+రా% భవనంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ రాజ్యాంగానికి లోబడి ప్రచురణలు చేస్తున్న విలేకరుల పై దాడులు అరికట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులకు, విలేకరులకు అక్రిడిటేషన్ లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్తించే విధంగా చూడాలన్నారు. త్వరలో నిర్మల్ జిల్లా యూట్యూబ్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ చేస్తామని పేర్కొన్నారు. ఇందులో.. మొహమ్మద్ ఉస్మాన్, కృష్ణ ముదిరాజ్, భోజన్న నాని, రషీద్ ఆలం, నర్సయ్య, శంకర్, భీమేష్, శ్రీనివాస్, మధుకర్, శ్రీనివాస్, రాజు, ఇసాక్ అలీ, తదితరులు ఉన్నారు.



# గుడ్ న్యూస్ పేర్లతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను మభ్యపెట్టడం వద్దు

## ఇచ్చిన హామీలను అమలు చెయ్యడం కావాలి - లేకుంటే పోరాటమే....

## అంగన్వాడీల జిల్లా సదస్సులో సీఐటీయు పిలుపు

బెల్లంపల్లి, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి)

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ %ుడ% హెల్పర్స్ యూనియన్ ( సీఐటీయు) మంచిర్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని తాపీ సంఘం భవనంలో జిల్లా అధ్యక్షురాలు భానుమతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అబ్బోజు రమణ, దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులులి మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకపోవడం వల్ల ఆ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తయిన అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు, అసంఘటితరంగా కార్మికుల సమస్యలు, ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు , ఇవి ఏవి కూడా ప్రభుత్వం అమలు చేయట్లేదు.స్త్రీ,శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి ఐన సీతక్క పదేపదే గుడ్ నైట్ గుడ్ న్యూస్ అంటూ కాలయాపన చేస్తూ అంగన్వాడీ ఉద్యోగుల మౌనాన్ని చూస్తున్నారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని మరోసారి హెచ్చరిక చేస్తున్నాం. సంకె రవి సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ... కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికుల రక్షణ చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్లకు ఊడిగం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది.ఐసిడిఎస్ కు బడ్జెట్ ను తగ్గిస్తూ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా కార్మిక



వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పలి. మనకు అన్ని హక్కులు కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని పార్లమెంటు సాక్షిగా అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. భానుమతి అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలి. మినీ నుండి మేన్ ఐన టీచర్లకు మెయిన్ జీతం వేయాలి. టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలి. వయసు పైబడిన వాళ్లకు జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలి.ప్రభుత్వం నుండి అంగన్వాడి సెంటర్ కు సరఫరా అయ్యే సరుకులు, వస్తువులు నాణ్యతగా పంపించాలి.రెండు ఆన్లైన్ యాప్ లు, ఆఫ్లైన్ రిజిస్టర్లు రాయడంతో అనేక ఇబ్బందులు పడుతున్నాము. ఆన్లైన్ యాప్ లు తొలగించాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు , ఇంటి అద్దెలు పెంచాలి. ప్రభుత్వమిచ్చే ఇందిరమ్మ ఇండ్లు , ఇళ్ల స్థలాలు అంగన్వాడీ ఉద్యోగులకు ఇవ్వాలి. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. అర్హులైన ఆయాలను టీచర్ గా ప్రమోషన్ చేయాలి. అంగన్వాడి ఉద్యోగుల పట్ల ఐసిడిఎస్ అధికారుల



వేధింపులు ఆపాలి.రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జిల్లాలోని అధికారులు జిపిఎస్ ఫోటోల పేర్లతో అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇది సరైంది కాదు. ఇప్పటికే అధికారులకు చెప్పాము. జిపిఎస్ ఫోటోలు పెట్టే దానిని విరమించుకోవాలి లేకుంటే ఆందోళన పోరాటాలు చేస్తాము.ఈ కార్యక్రమంలో రాజమణి అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి , అనురాధ సత్యవతి శంకరమ్మ విజయలక్ష్మి సబిత శారద ప్రవీణ లావణ్య స్వాతి గిరిజ స్రవంతి మరియు దాసరి రాజేశ్వరి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు , శోభ, దాగం రాజారాం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు, దేవదాస్ బెల్లంపల్లి మండల కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూప అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది

బెల్లంపల్లి, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి)

మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ అమ్మ ఒడి శాశ్వత దాతలు మరియు అమ్మ ఒడి సభ్యులు

ముల్కాల చెంద్రయ్య గారు 500/-,శ్రీకాంత్ రైల్వే ఉద్యోగి 1000/-గొడుగుల మహేష్ 500/-,గొర్ల శ్రీనివాస్ 1500/-,గొడిసెల తిరుపతి 500/-,మిట్టపెల్లి మల్లేష్ 500/-దండె రాజేష్ 500/-, సబ్బని నరేష్, 500/-,గొడుగుల మహేష్ ఫ్రెండ్ గుజార్ రాహుల్ సింగ్ 70,ఇనుకొండ రమాదేవి-ప్రసాద్ దంపతులుహైదరాబాద్ వారు 1116/-,మరాఠీ నవీన్ 500/-,హనుమాండ్ల ప్రత్యూష పుట్టినరోజు సందర్భంగా 1000/-









,కరిష్మా పుట్టినరోజు సందర్భంగా 1000/- విరందరి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు,కూలీలకు,బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 305వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో

అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,మల్లక్క, రంగ సురేష్, మేదరి రవి, లెంకల శ్రావణ్ కుమార్ (సన్నియాదవ్)యండి యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి,కామేర శివ

పాల్గొన్నారు.

# కార్యకర్త తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

జన్నారం డిసెంబర్ 29( ప్రజా జ్యోతి న్యూస్)

జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శాకీర్ అలీ తండ్రి అంత్యక్రియల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పాల్గొన్నారు. శాకీర్ అలీ తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం సాయంత్రం కవ్వాల్ గ్రామానికి వచ్చి శాకీర్ అలీ తండ్రి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గోశాల అభివృద్ధికీ కృషి చేద్దాం

నార్నూర్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి )

అందరి సహకారంతో గోశాలను అభివృద్ధి చేద్దామని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. గోశాల అభివృద్ధి విధి విధానాల కొరకు నార్నూర్ మండల కేంద్రలోని గోశాలలో సమావేశం నిర్వహించారు. గోమాతల రక్షణ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకుందామని అన్నారు. కార్యక్రమంలో

బిజెపి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జ్ఞానోబా పుష్కర్, బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్,జేఏసీ మాజీ చైర్మన్



రాథోడ్ ఉత్తమ్, పంచాయతీ రాజ్ %ఙజు% ధర్మేందర్ ఆడే,కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు వసంత్ ఆడే, గజానంద్ సెట్, విశాల్ సెట్, చాలూర్ కర్ ప్రకాష్, మాజీ ఎంపిటిసి రాథోడ్ రమేష్, ఠాక్ర నాయక్,మాజీ సర్పంచ్ రాథోడ్ సావిందర్, రామ్ నివాస్, సంతోష్ కుత్తే,అన్న భావు సాటే అధ్యక్షులు కొర్రల మహేందర్, ధర్మ రక్షిత్, జాదవ్ సురేష్, చవాన్ మోహన్, పవార్ గజేందర్, జాదవ్ నానేష్, దీపక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గోశాల మండల కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గా ధర్మేందర్ ఆడే,అధ్యక్షులు జ్ఞానోబా పుష్కర్, జనరల్ సెక్రెటరీ గజానంద్ సెట్, కోశాధికారి విశాల్ సెట్, ఉపాధ్యక్షులుగా మాజీ సర్పంచ్ సావిందర్, కుత్తే సంతోష్ లను ఎన్నుకున్నారు.

# ఐక్యతతో గ్రామాల అభివృద్ధి సాధ్యం

బోథ్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి)

ఐక్యతతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆదిలాబాద్ ఎంపీ జీ నగేష్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కౌట-బి లో గ్రామానికి చెందిన వై. లింగారెడ్డి రూపొందించిన మన ఊరు కౌటబి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటినుండి నుంచి కౌట బి గ్రామం ఐక్యతతో అభివృద్ధి చెందిందన్నారు. ఉద్యోగాలలో, చదువుల్లో, రాజకీయాల్లో, వ్యవసాయంలో చైతన్యవంతమైన గ్రామమని పేర్కొన్నారు. ఆది నుంచి గ్రామం పట్టుదలతో అనుకున్న దాన్ని సాధించే తత్వం ఉన్న గ్రామస్తులని ఎంపీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం పరంగా గ్రామస్తులు ఉద్యమాలు చేసి అనుకున్నది సాధించుకుంటున్నారన్నారు. జిల్లాలో అనేక గ్రామాలు కౌట బి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ఐక్యతతో అభివృద్ధి చెందాలన్నారు. ఉన్నత చదువులు చదివిన యువకులందరూ పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని జిల్లా కలెక్టర్ నుండి క్రింది స్థాయి వరకు ఉద్యోగాలు చేసేవారు ఉన్నారన్నారు. గ్రామంలో ఉండకుండా గ్రామం పై ప్రేమతో క్యాలెండర్ ను రూపొందించిన తీరు చూస్తే స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంపీని వివేకానంద యూత్ సభ్యులు సన్మానించారు. ఎంపీ సైతం క్యాలెండర్ రూపకర్తను శాలువాతో సన్మానించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు, యువజన సంఘం నేతలు పాల్గొన్నారు.



# అనిల్ జాదవ్ యువసేన ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 29 డిసెంబర్

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా స్థాయి

అనిల్ జాధవ్ యువసేన ఆధ్వర్యంలో క్రికెట్, కబడ్డీ టౌర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి హాజరయిన మాజీ మంత్రి జోగు రామన్న మరియు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్,

ముందుగా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో అంబెడ్కర్ విగాహనికి పూల మాల వేసి నివాళులర్పించి గ్రామంలో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించిఅనిల్ జాధవ్ యువసేన బజార్ హత్నూర్ ఆధ్వర్యంలో చిలుకూరి శరత్ కృష్ణ ప్రత్యేక చొరవతో ప్రారంభమైన భగత్ వినోద్ స్మారక కబడ్డీ టౌర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి జోగు రామన్న మరియు,బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా రూ. 15,000 లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అందజేశారు.

అనంతరం బీఆర్ఎస్ పార్టీ బజార్ హత్నూర్ మండల శాఖ ఆధ్వర్యంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సహకారంతో ఈనెల 5వ





తేదీన ప్రారంభమైన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు ముగింపు సందర్భంగా ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి జోగు రామన్న మరియు, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గెలిచిన జట్లకు మొదటి బహుమతిగా రూ. 25,000/- లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అందజేశారు. రెండవ బహుమతిగా రూ. 15,000/- లను మాజీ మంత్రి జోగు రామన్న అందజేశారు.

ఈ సందర్భంగా యువకులు ముఖ్యఅతిథులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని యువకులకు క్రీడల్లో తప్పకుండా తమ ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఆట వరకే గెలుపోటములు ఉండాలని గెలుపుతో పొగరు ఓటమితో బాధ రాకుండా ఇరు జట్టులు కూడా అనుభవాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనిల్ జాదవ్ యువసేన ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 29 డిసెంబర్

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా స్థాయి అనిల్ జాధవ్ యువసేన ఆధ్వర్యంలో క్రికెట్, కబడ్డీ టౌర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి హాజరయిన మాజీ మంత్రి జోగు రామన్న మరియు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్, ముందుగా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో అంబెడ్కర్ విగాహనికి పూల మాల వేసి నివాళులర్పించి గ్రామంలో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించిఅనిల్ జాధవ్ యువసేన బజార్ హత్నూర్ ఆధ్వర్యంలో చిలుకూరి శరత్ కృష్ణ ప్రత్యేక చొరవతో ప్రారంభమైన భగత్ వినోద్ స్మారక కబడ్డీ టౌర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి జోగు రామన్న మరియు,బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా రూ. 15,000 లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ బజార్ హత్నూర్ మండల శాఖ ఆధ్వర్యంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సహకారంతో ఈనెల 5వ తేదీన ప్రారంభమైన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు ముగింపు సందర్భంగా ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి జోగు రామన్న మరియు, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గెలిచిన జట్లకు మొదటి బహుమతిగా రూ. 25,000/- లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అందజేశారు. రెండవ బహుమతిగా రూ. 15,000/- లను మాజీ మంత్రి జోగు రామన్న అందజేశారు. ఈ సందర్భంగా యువకులు ముఖ్యఅతిథులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని యువకులకు క్రీడల్లో తప్పకుండా తమ ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఆట వరకే గెలుపోటములు ఉండాలని గెలుపుతో పొగరు ఓటమితో బాధ రాకుండా ఇరు జట్టులు కూడా అనుభవాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

అడ్డాకుల, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) అడ్డాకుల మండలంలోని కందూరు అనుబంధ



గ్రామమైన చౌడాయిపల్లి గ్రామానికి చెందిన సున్నపు కొండమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకులు, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కాటవరం శంకర్ , రామచంద్రయ్య, బాలస్వామి, కూరటి రాములు, కాషన్న, కూరటి కురుమయ్య, మన్నెంకొండ, కులపెద్దలు పాల్గొన్నారు.

# ఒంటికాలుపై నిలబడి సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

నాగర్ కర్నూల్, డిసెంబర్ 29ప్రజాజ్యోతిజి

పదిహేను సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్





చేయాలని నాగర్కర్నూల్ సమగ్ర శిక్ష జె ఏ సి అధ్యక్షుడు మురళి అన్నారు.జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ప్రాంగణంలో గత 20 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె దీక్షకు కొల్లాపూర్ పట్టణానికి చెందిన వివిధ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో సంఘీ భావం తెలిపారు.20వ రోజైనా ఆదివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు ఒంటిగాలు పై నిల్చుని నిరసన తెలిపారు.ఈ సందర్భముగా అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ల సాధన కొరకు గత 20 రోజుల నుంచి సమ్మె చేస్తున్నామని సమస్యకు పరిష్కారం చూపకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని,తాము విద్యాశాఖ తెలంగాణ సమగ్ర శిక్షావ ఒప్పంద పద్ధతిలో అర్హతలతో ఇంటర్వ్యూ ద్వారా ఎంపికై రాష్ట్రవ్యాప్తంగా పలు హోదాల్లో 21 వేలకు పైగా15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నామని అర్హతలు ఉన్నప్పటికీ ఉద్యోగ భద్రతకు నోచుకోకపోతున్నామన్నారు.

# చిన్నారి చికిత్సకు 5 లక్షల ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, డిసెంబర్ 29ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామానికి చెందిన విజయకుమార్ కుమార్తె



క్రీతిక (7) బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న విషయం ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో హైదరాబాద్ లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో చిన్నారి చికిత్స నిమిత్తం ఐదు లక్షల ఎల్ఓసిని అందించి చిన్నారి త్వరగా కోలుకోవాలని కోరారు.

# మృతుని కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం

కల్వకుర్తి డిసెంబర్ 29( ప్రజా జ్యోతి):

కల్వకుర్తి మండల పరిధిలోనిమార్చాల గ్రామంలో దూదేకుల హుస్సేన్ అనారోగ్యంతో మరణించారు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 5000/- రూ ఆర్థిక సాయం మాజీ సర్పంచ్ దేశం వెంకటరెడ్డి అందజేశారు. కుటుంబానికి ఏ ఆపద వచ్చిన ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ ఉప సర్పంచ్ మదన్ మోహన్ రావు, మాజీ ఎంపిటిసి కడల సంతోష మల్లేష్ , మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, కంకల శ్రీశైలం, నరేష్ గౌడ్, కుటుంబ సభ్యులు నిజాం సర్కార్ ,లాల్ మహమ్మద్ ,ఖాదర్, ఖలీల్, మైబెల్లి ,టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తిరుపతి,అంజి సురేష్,రమేష్, శ్రీనివాసులు, శ్రీకాంత్ గౌడ్, కృష్ణ,గణేష్, ఉన్నారు.



# జ్ఞాన సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు విజయవంతం చేద్దాం....

## సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్

కల్వకుర్తి డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):

జ్ఞాన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీనియర్స్ స్వేరో దుబ్బ నాగేష్ పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి ఆర్ అండ్ బి అతిథి గృహంలో నాగర్ కర్నూలు జిల్లా స్వేరో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీనియర్స్ స్వేరోస్ దుబ్బ నాగేష్ ,ఎదిరి మల్లేష్ ,బుద్దుల రామకృష్ణ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే జనవరి 3న పరకాల లో జరిగే మాత సావిత్రిబాయి పూలే జయంతిని విజయవంతం చేసేందుకు జిల్లాలోని స్వేరోస్ అందరు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.. అక్షరం ఆర్థికం ఆరోగ్యం అనే ప్రధాన లక్ష్యాలతో స్వేరో ఆర్గనైజేషన్ ముందుకు సాగుతుందని వారు పేర్కొన్నారు, సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జ్ఞాన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానానికి ఆశయానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని వారి సందర్భంగా పేర్కొన్నారు..ఉపాధ్యక్షులు వడ్డేమాన్ మోహన్ కుమార్, జిల్లా సోషల్ మీడియా కమాండర్ సంపత్ కుమార్,



సీనియర్ స్వేరోస్ నాయకులు పోలే ,శేఖర్,పదర మండల ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వంద శాతం పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్29:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగిరం చేసి జిల్లాలో వందశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.ఆదివారం మరికల్



మండలంలోని అప్ప0పల్లి, మరికల్ పట్టణంలోని దత్తాత్రేయ కాలనీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయి లో పర్యవేక్షణ చేశారు.ఈ సందర్భంగా మరికల్ మండలం అప్పంపల్లి లో సర్వే సిబ్బందితో మాట్లాడారు.మండలం మొత్తానికి సర్వే ఎంత శాతం నమోదైందని కలెక్టర్ ప్రశ్నించగా,61 శాతం నమోదు అయినట్లు ఎంపీడీఓ కొండన్న కలెక్టర్ కు తెలిపారు.సర్వేను ఈ రెండు రోజుల్లో ఇంకా వేగంగా చేపట్టాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు.అనంతరం కలెక్టర్ మరికల్ పట్టణంలోని దత్తాత్రేయ కాలనీకి వెళ్లి అక్కడ జరుగుతున్న సర్వే తీరును



పరిశీలించారు.యాప్ లో ఏమైనా సమస్యలు వస్తున్నాయా ? అని అడిగారు. యాప్ లోని కాలాంశాల ప్రకారం వివరాలను నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నెలాఖరు నాటికి వంద శాతం సర్వే పూర్తి కావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సిఈఓ జ్యోతి,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం

**-శ్రీకృష్ణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో సుమారు 300 మందికి ఉచిత విద్య పరీక్షలు మందులు అందజేత**

జడ్చర్ల డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)

నియోజకవర్గంలో మిడ్జిల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన శ్రీకృష్ణ సూపర్





స్పెషాలిటీ హాస్పిటల్ జడ్చర్ల వారి సహకారంతో బిగ్ టీవీ వారి సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయింది. ఈ శిబిరాన్ని జడ్చర్ల మార్కెట్ చైర్ పర్సన్ జ్యోతి ఆల్వాల్ రెడ్డి స్థానిక ఎస్సై శివ నాగేశ్వర నాయుడు స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకుల తో కలిసి ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరంలో న్యూరో ఆర్తో సంబంధిత రోగాలకు రోగాలతోపాటు కిడ్నీ సంబంధిత వ్యాధులకు బిపి షుగర్ వ్యాధులకు గాను వైద్య పరీక్షలు నిర్వహించారు ఇందులో మండలంలోని సుమారు 300 పైగా మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య పరీక్షలు చేసుకున్న వారికి అవసరమైన వారికి అక్కడే ఉచితంగా మా ముందుల అందజేశారు అవసరమైన వారికి ఆసుపత్రికి రిఫర్ చేశారు అంతకుముందు బిగ్ టీవీ జడ్చర్ల నియోజకవర్గం ఇంచార్జ్ జమీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తంగెళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి మాట్లాడుతూ మిడ్జిల్ మండల కేంద్రంలో ఉచిత మెడికల్ క్యాప్ ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిమానమని ఇలాంటి శిబిరాల ద్వారా బీద ప్రజలకు ఎంతగానో ఉ



పశమనంగా ఉంటుందని ఇలాంటి వైద్య శిబిరాలతో ప్రజలు రోగాల పట్ల అవగాహన కలిగి ఉండడంతో పాటు ముందస్తు సమాచారంతో ప్రజలు రోగాల బారిన పడకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వీలుంటుందని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీకృష్ణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి జడ్చర్ల వారు బిగ్ టివి వారు మిడ్జిల్ మండల కేంద్రంలో శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఇలాంటి వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహిస్తూ నిరుపేదలకు అండగా నిలవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రబ్బాని, మాజీ ఎంపిటిసి గౌస్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, నాయకులు సంపత్ కుమార్, కాంగ్రెస్ శ్రేణులతో పాటు శ్రీకృష్ణ హాస్పిటల్ డైరెక్టర్ అమరేందర్ రెడ్డి,డాక్టర్లు క్రాంతి, నాగరాజు, వాణి, మిడ్జిల్ ఎస్సై శివ నాగేశ్వరనాయుడు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఈ ఎఫ్ జడ్చర్ల నూతన అధ్యక్షుడిగా కావాలి కృష్ణ మాదిగ ఏకగ్రీవ ఎన్నిక

జడ్చర్ల : డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి)

మాదిగ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా కావాలి కృష్ణ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆదివారం జడ్చర్ల



పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్ లో మాదిగ ఉద్యోగస్తుల సమావేశంలో ఎలక్షన్ కమిషనర్ గా గుండు శ్రీనివాసరావు మాదిగ ఆధ్వర్యంలో సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గౌరవ అధ్యక్షులు కొంగలి మోహన్ రాజు , అధ్యక్షులు కావలి కృష్ణ మాదిగ ఉపాధ్యక్షులు ఎన్ నాగయ్య, పి యాదయ్య, ప్రధాన కార్యదర్శి సి, జీవన్ మాదిగ సంయుక్త కార్యదర్శి జయ ఉత్తరయ్య, మన్యం, కోశాధికారిగా పోలే యాదయ్య మాదిగ లీగల్ అడ్వైజర్ గా ఏం లక్ష్మీనారాయణ ఈసీ మెంబర్స్ గా ఎస్ కుర్మయమాదిగ, ఎల్ నరసింహులు మాదిగ, జి రాములు, పి నరసింహులు, ఎం నారాయణ, లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కావాలి కృష్ణ మాట్లాడుతూ మాదిగ ఉద్యోగస్తులను ఏకతాటిపై తెచ్చేందుకు నిర్విరామంగా కృషి చేస్తానని ఈసీ సభ్యులు గౌరవ అధ్యక్షులు సూచనల మేరకు ఎన్నికైన కమిటీ పని చేస్తుందని ఉద్యోగాలు సాధించుకున్న స్థలంలో భవన నిర్మాణం ఉద్యోగుల సమస్యలపై పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు జడ్చర్ల శాఖ మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా తనని ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించి ఎన్నుకున్నందుకు తోటి మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. గారు అధ్యక్షులుగా ఎన్నికైన మోహన్ రాజు సంఘం ఉన్నతికి పదివేల రూపాయలు ప్రకటించగా అధ్యక్షులు కావలి కృష్ణ పదివేల రూపాయలు ప్రధాన కార్యదర్శి జీవన్ ఐదువేల రూపాయలు రాములు 3000 రూపాయలు ఉ త్తరాయ్య 3000 రూపాయలు ప్రకటించి సంఘానికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఎన్ నారాయణ మాజీ ఉ ద్యోగుల సంఘం అధ్యక్షులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ కళాశాల లెక్చరర్ మహమ్మద్ అలీ మృతి

నాగర్ కర్నూల్, డిసెంబర్ 29ప్రజా జ్యోతి:

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలో కాంట్రాక్టర్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ అలీ (38) ఆదివారం తెల్లవారుజామున నైట్ డ్యూటీ అనంతరం అక్కడే మార్నింగ్ వాకింగ్ చేస్తున్న క్రమంలో ఆకస్మాత్తుగా గుండెపోటుతో పడిపోగా చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మహమ్మద్ అలీ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మహమ్మద్ అలీ మృతికి పలువురు సంతాపం తెలుపగా, విషయం తెలుసుకున్న విద్యార్థులు జిల్లా ఆసుపత్రి వద్ద భారీ సంఖ్యలో చేరుకొని నివాళులు అర్పించారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణికురాలి బంగారం చోరీ

నాగర్ కర్నూల్, డిసెంబర్ 29ప్రజా జ్యోతి

ఆర్టీసీ బస్సు ఎక్కిన ప్రయాణికురాలి బంగారం చోరి అయిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని బిజినపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బిజినపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్పాఠశాల లో ఉ



పాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తు మహిళ బిజినపల్లి నుండి జడ్చర్ల వెళ్లడానికి వనపర్తి నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సు ఎక్కింది బస్సు ఎక్కిన క్రమంలో రద్దీ ఎక్కువగా ఉండడంతో తన చేతికి ఉన్న తులం బంగారు బ్రాస్లెట్ ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు.పోలీసులకు సమాచారం ఇవ్వడం తో పోలీసులు బిజినపల్లి బస్టాండ్ కు చేరుకొని బస్సులో ఉన్న ప్రయాణికులను చెక్ చేశారు.బ్రాస్ లైట్ దొరకపోవడంతో బస్సును పంపించారు. నిఘా నేత్రాలు పరిచయకపోవడంతోనే దొంగలు రెచ్చిపోతున్నారని ప్రయాణికులు వాపోతున్నారు వెంటనే ఆర్టీసీ అధికారులు స్పందించి నిఘా నేత్రాలను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# చీఫ్ మినిస్టర్ కప్ లో సత్తాచాటిన తాడూరు జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి

నాగర్ కర్నూల్,డిసెంబర్ 29ప్రజా జ్యోతి

హైదరాబాదులోని యూసుఫ్ గూడా కెవిబిఆర్ స్టేడియంలో జరుగుతున్న చీఫ్ మినిస్టర్




కప్ పోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం కేంద్రం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన బి.చంద్రశేఖర్ ఊషు పోటీల్లో రాష్ట్రస్థాయిలో మూడో స్థానం దక్కించుకున్నాడు. రాష్ట్రస్థాయిలో మూడోస్థానం పొందిన విద్యార్థి బి. చంద్రశేఖర్ కు పలువురు అభినందించారు.

# తోటపల్లి వాసికిఎల్ ఎల్ ఎం ప్రధానం చేసిన ఉస్మానియా వీసి కుమార్....

కల్వకుర్తి, డిసెంబర్ 29( ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన బుడుమ ఉమాపతి న్యాయ శాస్త్రంలో ఎల్ఎల్ఎం పట్టా పొందారు... ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ డాక్టర్ కుమార్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ కాసింగార్లు ఉమాపతికి ఎల్.ఎల్.ఎమ్ పట్టాను అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఉ మాపతి ఎల్ఎల్ఎం పట్టా అ న ు క ో వ డ ం అభినందనీయమని గ్రామీణ ప్రజలకు న్యాయ సేవలు అందించాలని వారు




ఆకాంక్షించారు. ఉమాపతికి అవార్డు రావడం పట్ల మిక్కి రాష్ట్ర అధ్యక్షులు విప్లవ గాంధీ, సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు కాటిక రామస్వామి, నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు దుబ్బ నాగేష్, ఉపాధ్యక్షులు మోహన్ కోశాధికారి రాజన్న, మిక్కీ సభ్యులు బాల్ జంగయ్య బీముడు రమేష్ నరేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉప్పల ట్రస్టు ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):

కల్వకుర్తి మండల పరిధిలోని మాచర్ల గ్రామానికి చెందిన కడారి వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో మరణించారు గ్రామస్తుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను ఓదార్చి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం గ్రామ పెద్దల ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆ కుటుంబానికి 3000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆ కుటుంబానికి అన్నివేళల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ ఎంపిటిసి కడల సంతోష్ మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, మాజీ వార్డు సభ్యులు నరేష్ గౌడ్, డొక్కా లింగం, కంకల శ్రీశైలం, యువజన నాయకులు తాండ్ర తిరుపతయ్య, కిషోర్, అంజి,సురేష్, రమేష్, గణేష్, కృష్ణ, రామకృష్ణ, ఉన్నారు.






## సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేసిన ప్రజలకు ధన్యవాదములు

✻ సిపిఎం మండల కార్యదర్శి మునిగేలా రమేష్

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీలలో స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో జరిగిన సిపిఎం జనగామ జిల్లా 3వ మహాసభలు మరియు బహిరంగ సభను జయ ప్రదానికి కృషి చేసిన పార్టీ శ్రేణులు అందరికీ , సహకారాలు అందించిన నాయకులకు అన్ని తరగతుల ప్రజలకు అధికారులకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు సిపిఎం మండల కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. సిపిఎం ఉద్యమ చరిత్రలో జిల్లా 3వ మహాసభల స్ఫూర్తితో పార్టీ విస్తరణకు ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తామని తెలిపారు. అనునిత్యం పేద ప్రజల పక్షాన సిపిఎం పోరాటం చేస్తుందని కార్మిక కర్షక మహిళల యువత విద్యార్థి హక్కుల కోసం నిలబడుతుందని అన్నారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఘన్పూర్ మండల ప్రజల సమస్యల పరిష్కారానికై పోరాటలు ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, చిలుముల్ల భాస్కర్ తొడెంగల ఐలయ్య, శివునిపల్లి శాఖ కార్యదర్శి భూశెట్టి రాంబాబు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు..

-యాదవ వాడలో ఇందిరమ్మ సర్వే నిర్వహించిన పంచాయితీ కార్యదర్శి వాజీద్



**సంగెం,(ప్రజాజ్యోతి):** మండలంలోని కుంటపల్లి గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభయాస్థం, ప్రజా పాలన ఆరుగ్యారంటీలో భాగంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లే లక్ష్యంగా,పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలతో గ్రామంలో గత 13 రోజులుగా ఇందిరమ్మ సర్వే ఆరు ఏడో వార్డులు యాదవ వాడ లక్క మారి వాడలొ పంచాయితీ కార్యదర్శి వాజీద్ ఇందిరమ్మ సర్వే నిర్వహించారు.ఈ కార్యక్రమంలొ గ్రామ అధ్యక్షుడు పెంతల ప్రతాప్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు జున్న రాజమల్లు,రౌతు వరదరాజులు,గ్రామ నాయకులు జున్న రమేష్,జున్న రాజ్ కుమార్,కావటి రాజు,పులిపాటి మధు,కత్తుల సురేష్,తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా యార కార్తీక్



**మొగుళ్లపల్లి డిసెంబర్ 29 ప్రజాజ్యోతి:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట గ్రామానికి చెందిన యార కార్తీక్ నియమితులయ్యారు. ఈ మేరకు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన యార కార్తీక్ పాత్రికేయులతో మాట్లాడారు. ప్రభుత్వం సమాచార హక్కు చట్టం కమిషనర్లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఆర్టిఐ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టిఐ కమిషనర్లను నియమించాలన్నారు. తెలంగాణలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నో రకాల ఆర్టిఐ దరఖాస్తులకు సమాధానం లేక పోతుందన్నారు. వేలల్లో ఆర్టిఐ దరఖాస్తులు ఉన్నాయని, ఇప్పటికైనా ఆర్టిఐ దరఖాస్తులకు స్పందించి..తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్, తెలంగాణ మహిళా కార్యనిర్వాహక అధ్యక్షరాలు జి ప్రియా రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట గడువులోగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయాలి

✻రాష్ట్ర హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ చాణక్య

**వరంగల్ సిటీ, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజినీర్ చాణక్య అన్నారు. ఆదివారం జిడబ్ల్యూఎంసీ పరిధిలోని కాశిబుగ్గ, తదితర ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఆన్లైన్ లో నమోదు తీరును ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన సర్వే నమోదులో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తప్పులు లేకుండా ఆప్ లో సర్వే వివరాలు నమోదు చేయాలని, సర్వే యాప్లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలన్నారు.సర్వే పారదర్శకంగా కొనసాగాలని, ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి లబ్ది చేకూర్చాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, రెవిన్యూ అధికారులు శ్రీనివాస్, శహజాది బేగం, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతం కోసం యువత పని చేయాలి..!

-పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్



**సంగెం,(ప్రజాజ్యోతి):** పరకాల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన యువత నూతన ఉత్సవముతో పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున సంగెం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన నూతనంగా పరిచయ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ హాజరై మాట్లాడారు.ముందుగా ఎన్నికైన పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ యువత,అన్ని గ్రామాల యూత్ నాయకులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిని మండల అధ్యక్షుడిని కమిటీ సభ్యులను యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ...పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలనుసారం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.పరకాల నియోజకవర్గంలో అన్ని పాత కమిటీలను రద్దు చేసి నూతన కమిటీలను కాంగ్రెస్ పార్టీ ఎన్నిక చేసిందన్నారు. గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో పందికొక్కుల్లా రాష్ట్రాన్ని దోచుకున్న దొంగలు కాంగ్రెస్ ని విమర్శిస్తే గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను,ప్రజల పై జరిగిన దౌర్జన్యాలను యువత ప్రజలకు తెలియజేయాలని సూచించారు. పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృఢ సంకల్పంతో ఉన్నారు.పది సంవత్సరాలు భూ కబ్జాలను,వనరులను దోచుకున్న దొంగల గుట్టు రట్టు చేసి అవినీతి బిఆర్ఎస్ అడ్రస్ లేకుండా చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు,చేస్తున్న అభివృద్ధిని గడపగడపకు తీసుకుపోయే బాధ్యత యువతపై ఉందన్నారు. అనంతరం మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ మాట్లాడుతూ.. ఇక నుండి గ్రామాల్లో యువతను బలపేతం చేస్తానని అన్నారు.యువత ప్రతి కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ అచ్చ వర్ష,మండల ఉపాధ్యక్షులు మందాటి అనిల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి భరత్,కార్యదర్శి సన్నీ శ్రీకరుడు,సీనియర్ నాయకులు శ్రీకర్,ఆగపాటి రామకృష్ణ,దామరుప్పుల వీరేష్,జిల్లా నాయకులు మర్రి క్రాంతి,గీసుకొండ వైస్ ప్రెసిడెంట్ మండల నరేష్,రాజు,రఘు,కార్తీక్,వివిధ గ్రామా ల యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడిగా తోటకూరి శ్రీకాంత్ గౌడ్ నియామకం




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ హిమాయత్ నగర్ లో గౌడ భవన్ లో గౌడ సంఘం నిర్వహించిన రాష్ట్ర సమావేశంలో ములుగు జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడిగా తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌడ సంఘం తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ చేతులమీదుగా శ్రీకాంత్ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ..తనపై ఎంతో నమ్మకంగా ములుగు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకులకు, ములుగు జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని గౌడ సంఘం జాతి కోసం,గౌడల అభివృద్ధి కోసం వారి సమస్యలపై నిరంతరం ఉద్యమించి పరిష్కరించే దిశగా పనిచేస్తానని అన్నారు.ములుగు ఏజెన్సీ ప్రాంతంలో సొసైటీల పునరుద్ధరణ కోసం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ లను ఎస్టీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గౌడ జాతి అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు.త్వరలోనే ములుగు జిల్లా కేంద్రంలో, మల్లంపల్లి మండలకేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహలను ఆవిష్కరణకు ఏర్పాటు చేస్తానని తెలిపారు.ములుగు జిల్లా కేంద్రంలో గౌడ కమ్యూనిటీ భవనం కోసం కృషి చేస్తానన్నారు.తనపై నమ్మకంతో ములుగు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షుడు బద్దం ధనుంజయ గౌడ్, జాయింట్ సెక్రెటరీ గోపిగాలి వసంత కుమార్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ గడ్డమీది కళ్యాణ్ గౌడ్, ములుగు గౌడ సంఘం జేఏసీ అధ్యక్షుడు ముంజాల బిక్షపతి గౌడ్, తెలంగాణ గౌడ సంఘం మహిళా అధ్యక్షురాలు గడ్డమీది అనురాధ గౌడ్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, బాలరాజ్ గౌడ్, తెలంగాణ ఆదర్శ కిరణం ఎడిటర్ ఫౌండర్ తాటి సుదర్శన్ గౌడ్,రాష్ట్ర ఎంసీ మెంబర్ తీగల లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్ గౌడ్,హన్మకొండ జిల్లా జాయింట్ సెక్రెటరీ బత్తిని వెంకటేశం గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ రాజ్యంతో-ఇంటింటా సౌభాగ్యం

-కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము

నాలుగో వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే



**మొగుళ్లపల్లి డిసెంబర్ 29 ప్రజాజ్యోతి:** ఇందిరమ్మ రాజ్యంలో.. ఇంటింటా సౌభాగ్యాలు కలుగుతాయని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని నాలుగో వార్డులో కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్న మొగుళ్లపల్లి పంచాయతీ కార్యదర్శి దాస్యం నరేష్ తో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇల్లు లేని నిరుపేదలు ప్రజాపాలనలో సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా గ్రామపంచాయతీ సెక్రెటరీ దాస్యం నరేష్ ఇందిరమ్మ యాప్ ద్వారా సర్వే చేపట్టడం జరుగుతుందని, ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామంలోని ప్రజలు ఇంటి పన్ను, నల్ల పన్ను, కరెంట్ బిల్లు, ఇంటి స్థలం పేపర్లు తగిన వివరాలు పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని నడిగోటి రాము కోరారు.

# జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



**కొత్తగూడ డిసెంబర్29( ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12000 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సుమారు 60 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( టి యు సి ఐ అనుబంధం హెచ్-106)రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో నేడు గంగారం, కొత్తగూడెం మండలాల గ్రామపంచాయతీ వర్కర్స్ నిర్మాణ సమావేశం గుండె శీను అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కోసం తమ జీవితం ను క్రొవత్తిలా కరిగించి జీపీ సిబ్బంది సేవ చేస్తున్నారని అన్నారు. 51వ జిఒను సవరణ చేసి 2024 జనాభా కు అనుగుణంగా సిబ్బంది సంఖ్య ను పెంచాలని అన్నారు. ఉన్న వారిపై పని భారాన్ని తగ్గించాలని అన్నారు. పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలని, ఒకటో తారీఖున అందరికి జీతాలు ఇచ్చినట్టుగా గ్రామపంచాయతీ సిబ్బందికి ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. జీపీ సిబ్బంది జేఏసీ అధ్యర్యం లో దశల వారి ఉద్యమం చేసినా ప్రభుత్వం స్పందించటం లేదని అన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి విధానడాలని లేదంటే పతనం తప్పదాన్నారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు అనుకూలంగా చట్టాలను మార్చటం దేశద్రోహం అని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక విధానాలపై సమరశీల పోరాటాలు ఐక్యంగా నిర్వహించాలని అన్నారు. కొత్తగూడె-గంగారం సంయుక్త మండలాల నూతన కమిటీ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జాయింట్ మండల నూతన కమిటీ15 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండె శ్రీను ఉపాధ్యక్షులుగా మిట్టపల్లి రవి,బచ్చల నరేష్,ప్రధాన కార్యదర్శి గాఈసం కాంతారావు సహాయ కార్యదర్శిగాచింత సంజీవ ,ఈక వెంకటేష్ కోశాధికారిగా బానోతు అశోక్,కార్యవర్గ సభ్యులుగా చింత యాకయ్య, లేదల్ల రాకేష్,సంగే రాజ కొమరయ్య, దనసరి సమ్మయ్య,మిడతపల్లి మహేష్,ఎర్ర రామచందర్,గూడెల్లి రవి,బొక్క ప్రశాంత్ తదితరులు ఎన్నికైనారు. ఇంకా ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా నాయకులు లేదల్ల రాజు, రైతు సంఘం నాయకులు కంగాల పాపయ్య తదితరులు సందేశాలు ఇచ్చారు.

# యూనిసెం ఆధ్వర్యంలో పత్తి పంట క్షేత్ర ప్రదర్శన




**వరంగల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 29( ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాపూర్ గ్రామంలో యూనిసెన్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం పత్తి పంట క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.భూక్య సారయ్య పొలంలో వేసిన యూనిసెన్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన శ్రీవల్లి మిరపరకం అద్భుతంగా దిగుబడి వస్తున్నట్లు కంపెనీ ప్రతినిధి అనిల్ తెలిపారు.ఈ నూతన అద్భుత మిర్చి వంగడాన్ని రైతులందరికీ క్షేత్ర ప్రదర్శన ద్వారా వివరించడం జరిగింది. క్షేత్ర ప్రదర్శనకు మండలంలోని 25 గ్రామాల నుంచి 400 మంది రైతులు హాజరయ్యారు.ఇలాంటి మిరప వంగడాన్ని అందించిన యూనిసెం అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మిర్చి పంట పండించిన రైతు భూక్య సారయ్య ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం వరంగల్ జిల్లా డిస్ట్రిబ్యూటర్ కార్తికేయ సీడ్స్ యజమాని కొట్టం కుమార్ రెడ్డి, నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన సబ్ డీలర్ బిక్షపతి, అనుముల హరికృష్ణ రెడ్డి, ఆధ్వర్యంలో మిరప తోట క్షేత్ర ప్రదర్శన నిర్వహించగా కంపెనీ ప్రతినిధులు అనిల్, రవి, వివేక్, కమలాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రాయపర్తి, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి.** రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1997 98 సంవత్సరానికి చెందిన ఎస్,ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాలలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి విద్యార్థులు బాల్య స్మృతులను గుర్తు చేసుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆడారు ,పాడారు, ఒక్కొక్కరి కుటుంబం సమస్యలను చర్చించారు. వారి కుటుంబాలు పిల్ల ,పాపలు, విద్యాభ్యాసాలు ఉద్యోగాలు గురించి మాట్లాడుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను సన్మానించారు. మెమెంటోలు అందజేశారు.సన్మానాన్ని గ్రహించిన ఉపాధ్యాయుల్లో ఆనాటి ఉపాధ్యాయులు బిల్లా విజయలక్ష్మి, రఘునందన్ రెడ్డి, కొయ్యడ వాసంతి, ఎన్నం రామ నరసయ్య, డానియల్, చంద్రశేఖర రావులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిన్నబోయిన రవి, షేక్ రఫీక్, నాగుబండి స్వాతి ఉమామహేశ్వరరావు, మాచర్ల ప్రభాకర్, అనపురం రాధిక, మహమ్మద్ అఫ్రోజ్ ఖాన్, స్వాతి, చందన, ఫిరోజ్ ఖాన్, శంకరాచారి, జేరిపోతుల యాకయ్య, మమత, మహబూబీ, అంకయ్య, గారె కర్ణాకర్, ఉల్లెంగుల ప్రభాకర్, యాకుబ్ పాషా, మహేందర్, శ్రీనివాస్, విష్ణు, సురేష్, రవి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## జీడికంటి రామచంద్రస్వామి ని దర్శించుకున్న హైకోర్టు జడ్జి రాజేశ్వరరావు పద్మావతి దంపతులు



**లింగాల గణపురం,డిసెంబర్,29 (ప్రజజ్యోతి):** మండలంలోని జీడికంటి వీరాచల సీతారామచంద్రస్వామి ని ఆదివారం హైకోర్టు జడ్జ్ నామావరపు రాజేశ్వరరావు, పద్మావతి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు భార్గవ్ పూర్ణ కుంభం చే స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆలయ విశిష్టతను భార్గవాచార్యులు వివరిస్తూ గతంలో రామచంద్ర స్వామి దేవస్థానం నుండి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయముకు ధూపదీప నైవేద్యాలు అందజేసేవారని గర్భాలయంలో ఉండే కోనేరు చాలా విశిష్టమైందని ఇందులోని నీరు తగ్గదు పెరగదని ఎలాంటి దుర్వాసన రావని స్వామి వారు స్వయంగా ఇక్కడ వెలిశాడు అనడానికి కోనేరే నిదర్శమని ఆలయ విశిష్టతను వివరించారు. ఆలయ విశిష్టతను తెలుసుకున్న హైకోర్టు జడ్జ్ రాజేశ్వరరావు మాట్లాడుతూ అతి పురాతనమైన ప్రాచీనమైన దేవాలయం ప్రచారం లేక వెనుకబడిందని తగిన గుర్తింపు లేక అభివృద్ధి చెందలేకపోతుందని ఆయన అన్నారు. దర్శించుకున్న వారిలో జనగామ జనగామ కోర్టు జడ్జ్ రవీందర్ శర్మ, సివిల్ జడ్జ్ రాధా, ఆలయ ఈవో చిందం వంశీ, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఏలే నరసింహులు (మూర్తి) రఘునాథపల్లి సిఐ శ్రీనివాస్ రెడ్డి లింగాల గణపురం ఎస్సై బండి శ్రావణ్ కుమార్ సిబ్బంది జనగామ ఉప్పలమ్మ దేవాలయ ఈవో కొండబోయిన రాములు, ఆలయ సిబ్బంది భరత్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళన సన్నాహక సమావేశం



**మరిపెడ,డిసెంబర్29(ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 1997-98 బ్యాచ్ ఎస్ఎస్సి విద్యార్థులు ఆదివారం పాఠశాలలో త్వరలో నిర్వహించబోయే పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సమావేశమైన 45 మంది విద్యార్థులు 28 సంవత్సరాల తర్వాత కలవడంతో ఉద్వేగానికి గురి అయ్యారు.చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ మురిసిపోయారు.కొందరు పిల్లలకు పెళ్లిళ్లు చేసి షటిల్ కాగా, మరికొందరు పిల్లలను చదివిస్తూ,మరికొందరు జీవితంలో ఒంటరితనం కుటుంబ భారంతో సతమతమవుతూ,కొందరు ఇంకా స్థిరపడక,అందరి కష్టసుఖాలను పంచుకొనికన్నీటి పర్యంతమైనారు.ఆనాటిగురువులను,తరగతిగదిముచ్చట్లను, పాఠశాలఅనుభూతులనుగుర్తుచేసుకొని పొంగిపోయారు .ఆనాటి రోజులు తిరిగి రావని గుర్తు చేసుకున్నారు.త్వరలోనే పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తామని దాని నిర్వాహన కోసం కమిటీ కూడా వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 1997-98 బ్యాచ్ ఎస్ఎస్సి విద్యార్థులుసరిత,పావని,రాధిక,మైబుబి,చాంద్ బి,వినోద, వసంత, శ్రీదేవి,శ్రీదేవి,మంజుల, వినోద, నాగలక్ష్మి, సైదాబి, అమృత, నాగమణి, జ్యోతి,శోభ,షేక్ మీరా,వెంకన్న,హకీమ్,రమేష్,భూమేష్,మల్లయ్య,వీరన్న,మల్సూరు, లింగస్వామి,వీర చారి,జహంగీర్,వీరన్న, వీరమల్లు,శ్రీరాములు,నాగయ్య,ముత్తయ్య, సోమన్న,వెంకన్న,వెంకన్న,శీను,రాజేష్,రమేష్,సైదులు,సత్యనారాయణ,శ్రీను,రమేష్,వీరన్న,మల్సూర్,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ఐదు నుండి ఆరు శాతం, రాష్ట్రంలో 15 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలి

## ప్రాథమిక విద్యకు ఇచ్చే అరకొర నిధులు సరిపోవడం లేదు

## విద్య పటిష్టతకు సంవృద్ధిగా నిధులు కేటాయించాలి:ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నల్గొండ, ప్రజాజ్యో ప్రతినిధి:
విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్ లో 15 శాతం నిధులు



కేటాయించాలి. కేంద్ర బడ్జెట్ లో 5 నుండి 6 శాతం నిధులు కేటాయించాలి.ప్రాథమిక విద్యకు ఇచ్చే అరకొర నిధులు సరిపోవడం లేదు. విద్య పటిష్టతకు సంవృద్ధిగా నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు.నల్లగొండ జిల్లా కేంద్రంలో లక్ష్మీ గార్డెన్ లో జరుగుతున్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ విద్య వైజ్ఞానిక మహాసభలో రెండో రోజు ఆదివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూటీఫ్ తొలి రోజూ మహాసభ సదస్సుల్లో పాల్గొన్న వక్తలు ప్రభుత్వ విద్యారంగం పటిష్టం కావాలని ఆకాంక్షించారు. మహాసభల్లో ప్రభుత్వ విద్యా పటిష్టత పైనే ప్రధానంగా చర్చ జరుగుతుందని అన్నారు. ప్రాథమహాసభలలో మధ్యాహ్న భోజనంలోనూ క్వాలిటీ పెంచాలి. మెనూ చార్జీలు పెంచాలని తీర్మానం చేసారు. బడికి సమాజాన్ని అనుసంధానం చేయాలని చర్చించారు. యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల్లో ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతంపై ప్రధానంగా చర్చలు జరుగుతున్నాయి.పాఠశాలల్లో ప్రభుత్వ పర్యవేక్షణ పెరగాలి. అన్ని రకాల పాఠశాలల్లో ఉన్న ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయాలి.అన్ని రకాల విద్యాసంస్థల్లో తాత్కాలిక భోధకులు ఉన్నారు. వీరి స్థానంలో రెగ్యులర్ పోస్టులు భర్తీ చేయాలని అన్నారు.ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠ్యంశాలనూ మరింత క్రియాశీలకంగా రూపొందించాలని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి మాట్లాడుతూ విద్యా హక్కు చట్టంను పూర్తి స్థాయిలో అమలు చేసేలా నిధులు కేటాయించాలి.కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నో డిటెన్షన్ పాలసీ రద్దు సరికాదని, డ్రాప్ ఔట్స్ తగ్గించేందుకే నో డెటెన్షన్ విధానం తీసుకొచ్చారు. గతంలో నే డెటెన్షన్ రద్దు అంశం తెరపైకి వస్తే కెసిఆర్ తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారు. ఇపుడు రేవంత్ రెడ్డి కూడా నో డెటెన్షన్ రద్దును వ్యతిరేకించాలని పేర్కొన్నారు.ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని 8 లక్షలకు, సేవింగ్స్ మినహాయింపును 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం వస్తు సేవలపై జీఎస్టీ పెంచుతూ పోతుంది కానీ, ఉద్యోగుల ఆదాయపు పన్ను మినహాయింపు మాత్రం పెంచడం లేదని ఆరోపించారు.పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల డిఏ లు, పెండింగ్ బిల్స్ ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని అన్నారు.విద్యా రంగ సమస్యలపై, ప్రభుత్వ విధానాలపై పోరాటాలు రూపొందిస్తాం అని తెలిపారు.మహాసభల స్ఫూర్తితో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డి ని మరోసారి గెలిపించుకునేందుకు కృషి చేస్తాం.విద్యా అంశం రాష్ట్ర జాబితాలో ఉండాలన్నదే మా డిమాండ్ అని




పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలు డిమాండ్ చేస్తున్నట్లుగానే... మాకు కూడా పెండింగ్ లో ఉన్న డిఏ లు, ఇతర పెండింగ్ సమస్యలపై ఉద్యోగస్తుల డిమాండ్స్ కూడా ఉన్నాయి. మా ఉపాధ్యాయ సమస్యలనూ క్లియర్ చేయాలి అని పేర్కొన్నారు.కాంట్రాక్టు ఉద్యోగులకు టైం స్కేల్ వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సిహెచ్. రాములు, రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్, రెడ్డి కోశాధికారి లక్ష్మారెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తులను జనవరి 15 లోపు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
నల్గొండ అర్బన్ కాలనీలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ సముదాయంలో చిన్న చిన్న మరమ్మతులన్నింటిని జనవరి15 లోపు పూర్తి



చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఆదివారం ఆమె సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వెనకవైపు నిర్మిస్తున్న నల్గొండ అర్బన్ కాలనీలోని ఇండ్లను తనిఖీ చేశారు. ఇది వరకే నిర్మించిన ఇళ్లలో చిన్న చిన్న రిపేరీలకు సంబంధించి అంచనాలను రూపొందించి జనవరి 15 లోపు పూర్తి చేయాలని అన్నారు. అలాగే అర్బన్ కాలనీలో మౌలిక వసతులకు సంబంధించి తాగునీటి సరఫరా, మురుగునీటి పనులు, విద్యుత్తు తదితర పనులన్నింటిని పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా ఈ కాలనీలో సుమారు 550 గృహాలు జి ప్లస్ టు మోడల్ లో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అధికారులు ఇదివరకే నిర్మించిన ఇండ్లను బ్లాకుల వారిగా చిన్న చిన్న డ్యామేజీల మరమతులను పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి గృహ నిర్మాణం పీడీ రాజకుమార్, పంచాయతి రాజ్ ఎస్ఈ తిరుపతయ్య, ఈఈ పిఆర్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైన విద్యార్థులు కె. భూమిజ, జి. మనోహర్ లు

మిర్యాలగూడ, డిసెంబర్ 29,( ప్రజాజ్యోతి ):





మిర్యాలగూడ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న నల్లగొండ జిల్లా స్థాయి జూడో సబ్ జూనియర్,కెడిట్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు విద్యార్థులు కె. భూమిజ, జి. మనోహర్ లు. త్రిపురారం మండలం నారమ్మ గూడెం గ్రామానికి చెందిన విద్యార్థులు మండల కేంద్రంలోని ఆల్ఫా హైస్కూల్లో విద్యనిభ్యసిస్తూ, కోచ్ కె. శ్రీధర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నారు. దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొన్న పోటీలలో మైనస్ 45 కేజీ ల విభాగంలో భూమిజ, మైనస్ 50 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థిలిద్దరూ పాల్గొననున్నట్లు జిల్లా జూడో కోచ్ కే. శ్రీధర్ తెలిపారు. విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం, పెద్దలు అభినందించారు.

# హిందీ తాత్కాలిక ఉపాధ్యాయిని పోస్టుకు దరఖాస్తు

గరిడేపల్లి,డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):
సూర్యాపేట జిల్లా గరిడేపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉ



న్న హిందీ తాత్కాలిక ఉపాధ్యాయిని పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి చత్రు నాయక్ తెలిపారు ఆదివారం ఆయన విలేకరులలో మాట్లాడుతూ హిందీ సబ్జెక్టులో డిగ్రీ, బీఈడీ పూర్తిచేసి ఆసక్తి కలవారు ఈనెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఎంపికైన వారికి 18 వేల రూపాయల వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు.

# ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న దినేష్ నాయక్

నల్గొండ, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)
పుడమి సాహితీ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆరో వార్షికోత్సవం సందర్భంగా ఖమ్మం వి ఎస్ గార్డెన్ లో ఆదివారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పుడమిరత్న జాతీయ విశిష్ట సేవా పురస్కారాలు 2024 అవార్డును పద్మశ్రీ వనజీవి దరిపల్లి రామయ్య, శ్రీరామదాసు పదవతరం వారసుడు కంచర్ల శ్రీనివాసరావు చేతులమీదుగా నల్లగొండ జిల్లాకు చెందిన క్యూ న్యూస్ నల్గొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రమావత్ దినేష్ నాయక్ అందుకున్నారు. ఈ సందర్భంగా దినేష్ నాయక్ మాట్లాడుతూ.. జర్నలిస్ట్ గా అనేక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నందుకు గాను గుర్తించి జాతీయ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందించారని అన్నారు. ఈ అవార్డు బాధ్యతను మరింత రెట్టింపు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలోమానవ హక్కుల పరిక్షణ సమితి జాతీయ చైర్ పర్సన్ హైమవతి, రాష్ట్ర చైర్ పర్సన్, అడ్వకేట్ అన్నపూర్ణ బాల్ రెడ్డి, జలసాధన సమితి అధ్యక్షులు అంజయ్య, సింగర్ ఝాన్సీ, శివలీల ఫౌండేషన్ సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# రిజన మహా నేత రాగ్యా నాయక్ ప్రస్థానం భావి తరాలకు ఆదర్శం

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## - ఘనంగా రాగ్యా నాయక్ వర్ధంతి, రక్తదాన శిబిరం ఏర్పాటు

మిర్యాలగూడ, డిసెంబర్ 29,( ప్రజాజ్యోతి ):
గిరిజన మహానేత, మాజీ ఎమ్మెల్యే దీరావత్ రాగ్యా నాయక్ రాజకీయ



ప్రస్థానం భావి తరాలకు ఆదర్శమన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ ). ఆదివారం రాగ్యా 23వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్లో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాలినడకన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ర్యాలీగా సాగర్ రోడ్డులోని బస్టాండ్ ఆవరణలో ఉన్న రాగ్యా నాయక్ విగ్రహం వద్ద దివంగత నేత సతీమణి, మాజీ చీఫ్ విప్ భారతి రాగ్యా నాయక్, పీసీసీ కార్యదర్శి ధీరావత్ స్కైలాబ్ నాయక్, రాగ్యా కుటుంబ సభ్యులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ దామరచర్ల మండలంలోని మారుమూల తండాలో జన్మించిన రాగ్యా నాయక్ చిన్నప్పటినుండి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ 1981లో కొండ్రపోలు గ్రామ సర్పంచ్ గా ప్రస్థానం మొదలుపెట్టి ఆపై మిర్యాలగూడ సమితి ప్రెసిడెంట్ గా, దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ గా, డిసిసిబి డైరెక్టర్ గా, 1997లో జిల్లా పార్టీ అధ్యక్షుడుగా, దేవరకొండ ఎమ్మెల్యేగా, పిసిసి సంయుక్త కార్యదర్శిగా ఎదిగారని అన్నారు. గిరిజనుల,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన రాగ్యా నాయక్ నక్సల్స్ చేతిలో బలి కావడం దురదృష్టకరమన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఆ మహానేత స్ఫూర్తితో నుండి






సేవ్ కాంగ్రెస్ సేవ్ మిర్యాలగూడ నినాదంతో ర్యాలీ ప్రారంభించి రాజకీయాల్లో విజయవంతంగా గెలుపొందానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,గాయం ఉపేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, జానీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, దామరచర్ల తాజా మాజీ ఎంపీపీ ధీరావత్ నందిని రవితేజ, యూత్ కాంగ్రెస్ నాయకుడు ధనావత్ సిద్దు నాయక్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# సేవా రత్న అవార్డు అందుకున్న శకుంతల రెడ్డి

గరిడేపల్లి,డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):
గరిడేపల్లి మండలం కొండాయిగూడెం గ్రామానికి చెందిన కేతిరెడ్డి లచ్చిరెడ్డి ఫౌండేషన్ నిర్వాహకురాలు కేతిరెడ్డి శకుంతల రెడ్డికి సేవారత్న అవార్డును మనం




ఫౌండేషన్ సంస్థ వారు 2024 సంవత్సరపు సెలబ్రేషన్ వేడుకల్లో సందర్భంగా ఈ అవార్డును అందించారు.ఈ సందర్భంగా లచ్చిరెడ్డి ఫౌండేషన్ నిర్వాహకురాలు శకుంతల రెడ్డి మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గంలో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు విద్యార్థిని, విద్యార్థుల అవసరాల కొరకు పలు సేవలు అందించినందుకు గాను ఈ అవార్డును ఫౌండేషన్ చైర్మన్ డా,చక్రవర్తి పలువురు పెద్దలు సేవ రత్న అవార్డును అందించారని తెలిపారు.

# నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

## కోదాడ పట్టణ సీఐ రాము

కోదాడ టౌన్, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):
నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ నూతన సంవత్సర వేడుకలు



ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని, వినోదం విషాదంగా మారకుండా చూసుకోవాలని కోదాడ పట్టణ సీఐ రాము పేర్కొన్నారు. ఆదివారం ఆయన దిశతో మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన నియమనిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపే వారిపై, బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ కేరింతలు కొడుతూ, బైకులను షేక్ డ్రైవింగ్ చేస్తూ, తోటి వారికి ఇబ్బంది కలిగిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి 12 గంటల తరువాత రోడ్ల పై కేకులు కట్ చేసినా, డీజే లు పెట్టి డ్యాన్సులు చేసినా, మద్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించినా తగు చర్యలు తీసుకుంటామన్నారు.ప్రభుత్వ ఆస్తులను కానీ, ప్రజల ఆస్తులని కానీ ధ్వంసం చేస్తే వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు నష్టపరిహారం కట్టాల్సి ఉ ంటుందన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పే క్రమంలో అసభ్య సందేశాలు, అసభ్య ఫోటో లు, అసభ్య ఆడియోలు పంపినా సహించేది లేదన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి 12 గంటల తర్వాత వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. డీజే పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో కుటుంబ సమేతంగా ఇళ్లలోనే వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఒక్క రోజు ఆనందానికి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దని కోరారు. వేడుకలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు.

# పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తా...!

## - నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, డిసెంబర్ 29,( ప్రజాజ్యోతి ):
పద్మశాలీల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీల సంఘం భవనం కోసం, మార్కండేయ స్వామి గుడి నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయిస్తానని, నిర్మాణం కోసం నిధులు కూడా మంజూరు చేయిస్తానని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు చేనేత కార్మికులకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. సంఘం కన్వీనర్ భావండ్ల పాండు మాట్లాడుతూ ఇప్పటివరకు పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.





ఐక్యంగా ఉండి రాజకీయంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జెల్లా రాంబాబు, రామ ప్రసాద్, మిరియాల కృష్ణయ్య,ఎర్ర మాద రాములు, రాపోలు వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ చిలుకూరి సక్కుబాయి, మల్లేష్, హనుమంత రెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, చెరుపల్లి చంద్రమౌళి, చిలుకూరి బాలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు కుట్టు శిక్షణ ఉపయోగపడుతుంది : అహ్మద్ చావుష్

### శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేత

మిర్యాలగూడ, డిసెంబర్ 29,( ప్రజాజ్యోతి ):
మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు కుట్టుమిషన్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని నేతాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అహ్మద్ చావుష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా కుట్టు మిషన్ శిక్షణ, క్లాత్ కటింగ్ తదితరాంశాలలో శిక్షణ ఇచ్చిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తమ సొంత కాళ్ళ మీద నిలబడటం కోసం కుట్టు మిషన్ ద్వారా ఉపాధిని పొందవచ్చని అన్నారు. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా మహిళలకు అందించే ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రియాజ్, మహమూద్, మస్తాన్ వలి, సుంకు శ్రీనివాస్, బాసిద్, ఘోరే, చౌదరి, కౌన్సిలర్ జానీ తదితరులు ఉన్నారు.



# తప్పుచేసి కుటుంబాలకు తీరని శ్లోకం మిగిల్చారు?

* కానిస్టేబుల్ శృతి గర్భవతి పుకార్లు మాత్రమే?
* సూసైడ్ గా పోస్టుమార్టం రిపోర్ట్
* విచారణ వేగవంతం చేస్తున్న ఎంక్వైరీ అధికారి సిఐ సంతోష్!.
* ఫోన్ చాటింగ్ కీలకం




**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 29( ప్రజాజ్యోతి):** కానిస్టేబుల్ శృతి గర్భవతి అనేది పుకార్లు మాత్రమే? విచారణ అధికారి. తప్పుచేసి మూడు కుటుంబాలకు తీరని శ్లోకం మిగిల్చిన వైనం.విచారణ వేగవంతం చేస్తున్న ఎంక్వయిరీ అధికారి సిఐ సంతోష్, ఫోన్ చాటింగ్ కీలకమని కోణంలో దర్యాప్తు చేపట్టారు. పూర్తి సమాచారం సేకరించాక జరిగిన ఘటన వివరాలు తెలుపనున్నట్లు సమాచారం. జిల్లాల్లో పలు రకాలుగా ప్రచారం? కంచ చేనిమేస్తుంది? కాపాడేది ఎవరు? జిల్లాలో జరిగిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. కామారెడ్డి జిల్లా భిక్కనూర్ ఎస్ఐ, కానిస్టేబుల్ ఆత్మహత్య కేసులో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ ముందస్తు ప్లాన్‌తోనే సూసైడ్ చేసుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా బయటపడ్డ వాట్సప్ చాటింగ్‌లో పోలీసులు కీలక అంశాలను గుర్తించినట్లు జిల్లాల్లో ప్రచారం జరుగుతోంది. వారం రోజులుగా వారిద్దరి మధ్య జరిగిన చాటింగ్‌లో ఈ విషయాలు వెలుగుచూసినట్లు విశ్వాసనే సమాచారం.ఎస్ఐ దగ్గర ఉన్న మూడు ఫోన్లలో ఒక్కటి మాత్రమే లాక్ ఓపెన్ కాగా.. మిగతా రెండింటిని పోలీసులు ఇప్పటి వరకు తెరవలేకపోయారు. ఫోన్ చాటింగ్ బయటపడితే అసలు కేసు చిక్కుముడి వీడుతుందని పోలీసులు భావిస్తున్నారు.ఎస్ఐ సాయికుమార్, కానిస్టేబుల్ శృతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ ఆత్మహత్యపై కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాలను పోస్ట్ మార్టంకు తరలించిన విషయం తెలిసిందే. అయితే ముగ్గురు కూడా నీటిలో మునగడంతోనే చనిపోయారని పోస్ట్ మార్టం నివేదిక వచ్చినట్లు తెలుస్తోంది. ముగ్గురి దేహాలపై ఎలాంటి గాయాలు లేవని నిర్ధారించినట్లు సమాచారం. అయితే ముగ్గురు ఒకే సమయంలో చనిపోయారా లేక ఒకరిని కాపాడబోయి మరొకరు ప్రాణాలు తీసుకున్నారా ఒకరి హత్య చేసిన తర్వాత డిఫెన్స్ లో ?మరొకరు ఆత్మ హత్య చేసుకున్నారా? రెండు ఆత్మ హత్యలు చూసి, మూడో వ్యక్తి ఎవరు?. ఒకే సమయంలో ముగ్గురు మునిగారా? లేక? ఏమైై ఉంటుంది అన్నది ప్రశ్నార్థకంగా మారింది?. ఏదేమైనప్పటికీ ఆత్మహత్యలు సమస్య కు పరిష్కారం కాదని మేధావుల వాదన!. తప్పు చేసేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించి ఇది మంచిదా. నా స్థాయికి. నా విలువకి, అని నిర్ధారించుకొని తప్పటడుగులు వేయకూడదని మేధావులు భావిస్తున్నారు. చట్టం ఎవరికి చుట్టం కాదు అనేది సత్యం!. నిజం, నిప్పులాంటిది, ఎప్పటికైనా దాని స్వరూపం, అధికారైన ఆపరేటర్ అయినా, టెక్నాలజీ పరంగా పట్టుపడతామన్న భయంతో ఎవరు ముందు ఎవరి తర్వాత ఎవరు చివరికి ఇది పక్కన పెడితే, ముగ్గురు సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో ఉండి, ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం, అనుకున్నదొకటి, జరిగింది మరొకటి, అనే కోణంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. అనే భావన, పోలీసులు సమాజానికి దిశా నిర్దేశం చేయాల్సిన అధికారులు ఇలా చేస్తే, సామాన్యులు, అవివేకులు ఇతరులు వారి ప్రవర్తన ఎలా ఉంటుందనేది జిల్లాలో హాట్ టాపిక్ ఆ మారింది, పోలీస్ అంటే సమాజంలో మంచి గౌరవం, హోదా వారి పనితీరుపై సమాజంలో వారి గౌరవం మర్యాదలు ఉంటాయి. ఎన్నో కేసులను ఛేదించిన ఎస్సై సాయికుమార్ ఇలా చేసుకోవడం ఏమిటి?. ఎస్సై సాయికుమార్, మహిళా కానిస్టేబుల్ శృతి, బీబీపేట సొసైటీ ఆపరేటర్, ,ఈ ముగ్గురు ఎవరైనా సమాజంపై అవగాహన ఉన్నవారే, ఇలా జరగడం కారణం. అంతుచిక్కడం లేదు. సమాజంలో వయసులో తేడాలు ఉన్నప్పటికీ సహజీవనం చేస్తున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి. అలాంటి వాటిని పోలీసులు పరిష్కరించి, సర్ది చెప్పి, కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబాలను కలిపేవారు. ఇలా చేసుకోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి?. సొసైటీ ఆపరేటర్ అంటే రైతు? ప్రతి సొసైటీలో అన్నదాతల, కష్టనష్టాల రైతుల పరిస్థితి బిబిపేట ఆపరేటర్ నిఖిల్ కు తెలియని కాదు. సామాన్య కుటుంబంలో సాధక బాధకాలు. ఎలా ఉంటాయని ఆ ముగ్గురికి తెలిసిన ఇలాంటి ఘటనకు కారణమై మిస్టరీగా మారడమే ముగ్గురి మరణాలపై అనుమానాలు నెలకొన్నయని సామాన్యుడి ఆవేదన. సమాజానికి దిశ, నిర్దేశం, చేయాల్సినవారు మరి ఇలాంటి ఘటనల కు పాల్పడితే జిల్లా పేరు, వారి,వారి కుటుంబ సభ్యుల, పరిస్థితి ఊహించుకుంటేనే?. ఏం జరిగి ఉంటుందనేది ప్రతి ఒక్కరి అభిప్రాయం. పూర్తి సమాచారం విచారణ అధికారి పూర్తి సమాచారం ఇవ్వనప్పటికీ, ఆత్మహత్యకు ముందు లేడీ కానిస్టేబుల్ శృతి, కంప్యూటర్ ఆపరేటర్ మధ్య జరిగిన సంభాషణ చాటింగ్ ఒకటి బయటపడ్డట్టు విశ్వాసనీయ సమాచారం?. కానిస్టేబుల్ శృతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ చాటింగ్‌లో ఆత్మహత్య చేసుకునే ప్రస్తావన వచ్చినట్టు పోలీసులు గుర్తించారని?. ఇద్దరు ,నేను, అంటే నేను ఆత్మహత్య చేసుకుంటానంటే, నీవు లేకుండా నేను ఎలా ఉంటా అనుకుంటున్నావ్, క్షణిక ఆవేశంలో చాటింగ్ చేసుకున్నారని?, చివరికి ఇద్దరూ ఏకాభిప్రాయానికి వచ్చి ఇద్దరం కలిసి సూసైడ్ చేసుకుందాం అనుకున్నట్లు. విశ్వాసనీయ సమాచారం?. సాంకేతిక పరిజ్ఞానం ఎంత ఉన్నప్పటికీ, సాంకేతిక పరిజ్ఞానంతో కాకుండా, వ్యక్తిగతంగా కలిసి మాట్లాడుకుంటే సమాచారం తెలియదు?.ఎస్సై సాయికుమార్ సన్నితులు ఎవరు? మహిళా కానిస్టేబుల్ శృతి స్నేహితురాలు ఎవరు? నిఖిల్ మిత్రులు ఎవరు?. ఈ ముగ్గురు ఎవరికైనా గత తమ తమ వ్యక్తిగత? ప్రైవేట్?. విషయాలు, చెప్పారా?. అలా చెప్తే నిజాయితీగా విచారణ అధికారికి సమాచారం ఇస్తారా అనేది అనుమానం.ఇలాంటి ఘటన సమాచారం ఇచ్చారా? నమ్మకమైన వారికి ఇలా జరిగిందని మనసులోని మాటను చెప్పుకున్నారా? అసలేం జరిగిందని, ముగ్గురు ఉద్యోగులుగా అపాయింట్మెంట్ వచ్చినప్పటి నుండి వారి ప్రవర్తన, వారి నడవడిక ఎలా ఉందనేది గమనించాల్సింది?. ఏదేమైనాప్పటికీ, మృతుల తల్లిదండ్రులు, భార్యా పిల్లలు, కుటుంబ సభ్యులకు తీరని శ్లోకం మిగిల్చారనేది సత్యం!.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

*అధనపు పొలిస్ కమీషనర్ బస్వా రెడ్డి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** యువత ఉద్యోగులు ప్రతి ఒక్కరు కూడా దానగుణాన్ని అలవర్చుకొని తమకు తోచిన సహాయం అందజేయాలని నిజామాబాద్ అధనపు పొలిస్ కమీషనర్ గట్టు బస్వారెడ్డి కోరారు. రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్ పుట్టిన రోజును పురస్కరించుకోని అదివారం తలసేమియా బాధితుల కోసం రెడ్ క్రాస్ లో రక్త దాన శిభిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హజరైన డిసిపి ( అడ్మిన్ ) బస్వారెడ్డి మాట్లాడుతు... విజ్ఞానం కావచ్చు అది రక్తదానం కావచ్చు ఏదో ఒక రూపంలో దానం చేయటం అవసరం అన్నారు. ఉన్నవారు లేని వారికి చేయడంతో దానగుణాన్ని పెంపొందించుకోవచ్చని ప్రతి ఒక్కరూ సమాజ సేవలో మమేకమై తమ వంతుగా అందరూ నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో తోట రాజశేఖర్ 82 వ సారి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ బి ఆంజనేయులు, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ జిల్కర్ విజయానంద్ ,కోశాధికారి కరిపే రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటకృష్ణ, డాక్టర్ రవీందర్, సెక్రటరీ అరుణ్ బాబు, వెంకటేశం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ తదితరులు ఉన్నారు.

## జనవరి 1 వరకు నవీపేట్ ప్రధాన రైల్వే గేట్‌మూసివేత




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, డిసెంబర్ 29 : మరమ్మతులు కొనసాగుతున్న దృష్ట్యా నవీపేట వద్ద గల 188 నెంబర్ లెవెల్ క్రాసింగ్ రైల్వే గేటును 2025 జనవరి 1వ తేదీ వరకు మూసి ఉంచడం జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వేకు చెందిన సీనియర్ సెక్షన్ ఇంజినీర్ బీ.శ్రీనివాస్ తెలిపారు. మరమ్మత్తు పనుల కారణంగా ఈ నెల 26 ఉదయం 7.00 గంటల నుండి రైల్వే గేటు మూసివేయబడినదని అన్నారు. ఈ నెల 30న రైల్వే గేటును తెరువాల్సి ఉండగా, అదనపు మరమ్మత్తు పనులు చేపడుతున్నందున రైల్వే గేటు మూసివేతను మరో రెండు రోజుల పాటు పొడిగించడం జరిగిందని అన్నారు. జనవరి 01 అర్ధరాత్రి అనంతరం రైల్వే గేటును తెరుస్తామని, రాకపోకలను యధావిధిగా పునరుద్ధరించబడతాయని తెలిపారు. ప్రయాణికులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి, మరో రెండు రోజుల పాటు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు జరపాలని సూచించారు. నిజామాబాద్-బాసర మార్గంలో ప్రయాణించాల్సిన ద్విచక్ర వాహనదారులు కమలాపూర్, మహంతం, మొకనపల్లి, గుండారం మీదుగా, ఇతర వాహనదారులు కల్యాపూర్, సాటాపూర్, తడ్బిలోలి, ఫకీరాబాద్ మీదుగా రాకపోకలు సాగించాలని సీనియర్ సెక్షన్ ఇంజినీర్ బీ.శ్రీనివాస్ కోరారు.

## యోగాలో వసంత లక్ష్మి గిన్నిస్ రికార్డ్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** యోగాలో పరిపూర్ణత గావించిన వసంత లక్ష్మి గిన్నిస్ రికార్డులోకి ఎక్కారు. గతంలో సమకోనాసనంలో గం.3.22 ని. రికార్డ్ ఉండగా, గం. 3.48 ని. ఆసనంలో ఉండి దానిని అదిగమించి రికార్డును సాధించారు. నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో గల దయానంద యోగ కేంద్రం సంచాలకుడు రాంచందర్ దగ్గర శిక్షణ పొందారు. రికార్డ్ సాధించిన వసంత లక్ష్మిని, శిక్షకుడు రాంచందర్ ను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ అభినందించారు.

## బోధన్‌లో సినిమా షూటింగ్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా బోధన్ లోని కమ్మసంఘంలో ఆదివారం బుల్లెట్ రెడ్డి అనే తెలుగు సినిమా షూటింగ్ లో భాగంగా ఫైటింగ్ సీన్ చిత్రీకరించారు. హీరో అది నారాయణ, హీరోయిన్ మేఘ విలన్ల తో పోరాట దృశ్యాలు చిత్రీకరించారు. ఫైట్ మాస్టర్ ఖయ్యూమ్ ఆధ్వర్యంలో ఫైట్ సూట్ చేశారు. హైదరాబాద్ కు చెందిన విలన్లు ప్రత్యేక పాత్రలో కనిపించారు. హీరో అది నారాయణ మాట్లాడుతూ షూటింగ్ కు పర్మిషన్ ఇచ్చిన బోధన్ ఏసీపీ శ్రీనివాస్, కమ్మ సంఘం నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రం విడుదల



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర నాల్గవ సిపిఎం పార్టీ మహాసభలు ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నందున మహాసభలు జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పార్టీ కార్యాలయంలో మహాసభల కరపత్రాన్ని విడుదల చేయటం జరిగింది. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలపై గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన ఉద్యమాలను సమీక్షించుకోవడంతోపాటు భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ఈ రాష్ట్ర మహాసభలు నిర్ణయించటం జరుగుతుందని ఆయన తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరించిన వ్యతిరేక విధానాలపైన ప్రధానంగా నిరుద్యోగ సమస్య పరిష్కారంలో మరియు రైతాంగ వ్యవసాయ చట్టాల మార్పుకు నిరసనగా, అదేవిధంగా కార్మిక చట్టాలలో తెచ్చిన మార్పులను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహించటం జరిగిందని మతోన్మాద చర్యలను నిరసిస్తూ మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలం పెంపుదల కొరకు ఉద్యమాలు చేయడం జరిగిందని కానీ ఇంకా అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని బిజెపి అనుసరించే ప్రజా సమస్యల పైన, లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు రాజ్యాంగ హక్కుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అ హామీల అమలు కొరకు ఈ మహాసభలో చర్చించుకుని ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. మహాసభల ప్రారంభ సందర్భంగా 25వ తేదీ నాడు సంగారెడ్డి పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికే ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి జిల్లాలో మాసభలు జయప్రదం కోసం ప్రజలు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తున్నారని 25న జరిగే బహిరంగ సభకు జిల్లా ప్రజానికం పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు ఈ మహాసభలకు సిపిఎం పార్టీ అఖిలభారత నాయకులు ప్రకాష్ కరక్ తో పాటు బీవీ రాఘువులు మరియు ఇతర కేంద్ర నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొని తమ సందేశాలు ఇస్తారని జిల్లా ప్రజలు ఈ మహాసభలకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎం గంగాధరప్ప, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్ మరియు ఐద్వా నాయకులు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాజ్యోతి నందిపేట్/డొంకేశ్వర్:** ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి కృషితో మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం డొంకేశ్వర్ మండలంలోని పలు గ్రామాల్లో పంపిణీ చేశారు. నడుకుడా గ్రామానికి చెందిన సాయిరెడ్డికు రూ.54,000 వేల చెక్కు. నికాల్పూర్ గ్రామానికి చెందిన తక్కు సంధ్యారాణికు రూ.14,000 వేల చెక్కు. అన్నారం గ్రామానికి చెందిన సాదుల సాయికిర్తనకు రూ.60 ,000 వేల చెక్కు పంపిణీ చేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోడిసెరం భూమేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వినయ్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా పాలనతో ప్రజలు సంతోషంగా ఉన్నారు

* జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబాయి ప్రసాద్
* ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాలతో అపూర్వ స్పందన
* ప్రభుత్వ ధ్యేయం ఆరు సంక్షేమ పథకాలు అమలు




**రామారెడ్డి డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి)** ప్రజాపాలన కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టతమకంగా తీసుకున్న 6 గ్యారంటిలు,ఎల్లారెడ్డి నియోజ కవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాలతో ఎల్లారెడ్డి కాంసెన్సీలో ప్రజల నుండి అపూర్వ స్పందన అపూర్వం గా ప్రజా ఆదరణ వస్తుంది.ప్రజల కొరకు ప్రజల భవిష్యత్తు రూపురేఖలు మార్చాలని కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల మేనిఫెస్టో లో భాగంగా ప్రజ పలానా కార్యక్రమం బ్రహ్మాండంగా ప్రజాధరణ పొందుతుంది. లబ్ధిదారులందరూ సంతోషంతో ప్రభుత్వ సంక్షేమాల కొరకు ఆర్జీలు పెట్టుకున్నారు. కొన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం జరిగింది. ఇలాగే సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నన్ని రోజులు కొనసాగుతూనే ఉంటాయి. ప్రజలు ఎవరు కూడా ధై ర్య పడవద్దు కాంగ్రెస్ ధ్యేయం ప్రభుత్వ లక్ష్యం.

**టిపిసిసి కామారెడ్డి జిల్లా నాయకుడు మాట్లాడుతూ...!**

గ్రామ ప్రజలు అత్యధికంగా 6 గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఇకముందు కూడా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల సుఖసంతోషంగా ఉండాలని ఉద్దేశంతో ఇంటింటా ఇందిరమ్మ సర్వే పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ఎలాంటి సందేహాలు ఉండకుండా, సమస్యలు తలెత్తకుండా అధికారులు గానీ, ఆయా శాఖ సిబ్బంది. ప్రతి ఒక్కరూ జాగ్రత్తతో లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సంక్రాంతికి రాష్ట్ర ప్రభుత్వం మరో సంక్షేమ పథకం ప్రవేశపెట్టబోతోంది. ఈ యొక్క సంక్షేమ పథకం ద్వారా ప్రజలకు మరికొంత ఇబ్బందులు తొలిగేవిధంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా సంక్షేమ పథకం ప్రారంభం చేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే 6 గ్యారంటీలను అమలు చేయడం జరిగింది. అందరికీ అందుబాటులో ఈ సంక్షేమ పథకాలు అందాయి. కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొన్ని సంక్షేమ పథకాలలోని సమస్యలు త్వరలోనే తీరుతాయని ప్రజలు ఆధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు.ఈ ప్రభుత్వం నూతనంగా ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా మరికొన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టే దిశగా కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తుందని, ఈమధ్య అనధికాలంలోనే అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ను జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ శభాష్ తెలంగాణ ప్రభుత్వం అని మెచ్చుకొని తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెల పడం జరిగింది. కాంగ్రెస్ అంటేనే సంక్షేమం, పేద మధ్యతరగతి అనే తారతమ్యం లేకుండా అందర్నీ ఆదరించే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుని ఉంది. గత బిఆర్ఎస్ పార్టీ 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారు. అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారు. అనడంలో ఎలాంటి సందేహం లేదు అదేవిధంగా ఈ అనధికారంలో ప్రవేశపెట్టే ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో లబ్ధిదారులు, ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోకూడదు అదేవిధంగా ప్రజలు మధ్యవర్తులను నమ్మకుండా ఉండాలని అన్నారు.ముఖ్యంగా అలాంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం తప్పదు అని జిల్లా సీనియర్ నాయకులు అంబాయి ప్రసాద్ అన్నారు.

## భరించలేని కంపు కొడుతోంది.. పట్టించుకోండి సారు!



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 29(ప్రజాజ్యోతి):** ఆ చెత్త కంపుని భరించలేము ఒక్క క్షణం అక్కడ నిలబడితే ప్రాణం పోయినంత పనే.ఇక రోడ్డుపై వెళ్లే గ్రామస్థులకు ఆ చెత్త వ్యర్థలా నుండి వచ్చే వాసనకు ముక్కులు మూసినా తట్టుకోలేని దుర్గంధం వెదజల్లుతుంది. ఇది మండల కేంద్రంలోని రామాలయం పక్కన గల వదల్పర్తి గ్రామానికి వెళ్లే దారి దుస్థితి...ప్రధాన రహదారిని ఆనుకోని మండలకేంద్రం నుంచి వదల్పర్తి గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డు పక్కనే చెత్తను పారబోశారు.దాంతో ఆ చెత్తకుప్పల నుండి వచ్చే దుర్గంధంతో గ్రామస్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు దానికి తోడు మటన్ చికెన్ దుకాణదారులు ఆ వ్యర్థాన్ని అక్కడ పడి వేయడంతో కుక్కలు వాటిని తీసుకొచ్చి రోడ్డుపై పడివేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చెత్త పోయడానికి ప్రత్యేకంగా డంపింగ్ యార్డులు నిర్మించిన విషయం విధితమే కానీ వాటిని వాడడమే అధికారులు మర్చిపోయారా లేదా మాకేవరు అడుగుతారు అనుకున్నారా? అనే ఆరోపణలు మాత్రం ప్రజల నుండి వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ చెత్తను తొలిగించి రోగాల బారిన పడకుండా చూడాలని వేడుకుంటున్నారు.

**పట్టించుకోని ప్రత్యేక అధికారులు...**

మండలంలోని పంచాయతీల పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. సర్పంచుల పదవీకాలం ముగిసి 11 నెలలైన, ప్రభుత్వం గ్రామాల్లో ప్రత్యేక అధికారులను నియమించిన విషయం తెలిసిందే.అయిన గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితి మరింత దిగజారింది. వేసవి, వర్షాకాలం ముగిసినా, చలి కాలంలో కూడా పారిశుధ్య నిర్వహణ పూర్తిగా నిలిచిపోవడం ప్రజల ఆవేదనకు కారణమవుతోంది.గ్రామాలల్లో దోమలపై ఫ్యాగింగ్ పిచికారీ చేయడంలో నిర్లక్ష్యం,చెత్త సేకరణ నామమాత్రంగానే ఉండడం వంటి కారణాలతో గ్రామీణ ప్రజలు మలేరియా,డెంగ్యూ వంటి జ్వరాలకు బారినపడుతున్నారు.మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో కనిపించకపోవడం,వల్లే పారిశుధ్య వ్యవస్థపై పట్టువదిలి ఉండటంతో ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో చెత్తచెదారంతో నిండిపోయిన దృశ్యాలు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.ఇకనైనా గ్రామీణ పారిశుధ్యంపై అత్యవసర చర్యలు తీసుకోవాలని,మండల అధికారులపై పర్యవేక్షణను కఠినంగా అమలు చేయాలని ప్రజలు చేస్తున్నారు.

## నగరంలోని అన్ని డివిజన్‌ల అభివృద్ధికి కృషి చేస్తా

నూడా చైర్మన్ కేశ వేణు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** గత ప్రభుత్వం, పాలకుల నిర్లక్ష్యం నగరంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడిపోయిందని నిజామాబాద్ అర్బన్ డేవలప్మెంట్ ఆథార్టి చైర్మెన్ కేశ వేణు అన్నారు. 7 వ డివిజన్ కు చెందిన రామర్తి గోపి, 8వ డివిజన్ కు చెందిన రమేష్ ల అధ్వర్యంలో స్థానిక ప్రజల ఆహ్వానం మేరకు నుడా చైర్మెన్ కేశ వేణు అదివారం రోటరీ నగర్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ నగర్ ప్రజలు పలు సమస్యలను కేశవేణు దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈసందర్భంగా కేశ వేణు మాట్లాడుతు... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో 7,8వ డివిజన్ తో పాటు అన్ని డివిజన్లలో లోని అన్ని సమస్యలను పరిష్కరించి డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఇందుకోసం సమస్యలను పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం నుండి అధిక మొత్తంలో నిధులు తీసుకువచ్చి డివిజన్లలో మౌలిక వసతులైన తాగునీరు, డ్రైనేజీల నిర్మాణం బీటీ రోడ్లు సిసి రోడ్లు విద్యుత్ దీపాలతో పాటు డివిజన్లో అవసరమైన చోట పార్కులను కూడా నిర్మిస్తామని ఆయన అన్నారు. నూడా చైర్మన్ గా తాను కూడా ప్రత్యేక నిధులతో డివిజన్ లోని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిస్తానని ఆయన పేర్కొన్నారు. ఇక నుండి ప్రతి నగరంలోని ప్రతి డివిజన్ ను సందర్శించి డివిజన్ లోని ప్రతి సమస్య పరిష్కారానికి నూడా చైర్మన్ గా ప్రత్యేక శ్రద్ధ చూపుతానని ఆయన ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్మర్తి గోపి కాలనీ సభ్యులు బంటు రామ్ కుమార్, వెంకటేశ్వర్ చారి,నరసింహ స్వామి, స్వామి గౌడ్, సతీష్ ,హనుమాన్లు,దత్తు, సుభాష్ చారి, సుదర్శన్, రూప్ సింగ్ కమిటీ సభ్యులు ఉన్నారు.

## భూముల విలువలు పెరుగుతున్నాయి రోజురోజుకు వ్యవసాయం విలువ తగ్గుతుంది

* భూమి విలువ పెరగటంతో భూమి విలువకు సమానంగా కల్తీ కూడా అంతే పెరుగుతుందని పలు అభిప్రాయపడుతున్నారు
* కోట్లలో విలువ చేసే భూముల అమ్ముకొని ఇతర నగరాలలో బంగ్లాలు నిర్మించుకుంటున్నారు
* కష్టపడే అమ్మానాన్న పీజీ డిగ్రీలు చదివిస్తే వ్యవసాయం లేకుండా పోతుంది రానున్న రోజుల్లో

**మనోహరాబాద్, డిసెంబర్ 29 ( ప్రజా జ్యోతి )** రోజురోజుకు భూమి విలువ పెరుగుతుంటే పరిశ్రమల పేరుతో వ్యవసాయం తగ్గిపోతుంది భూమి విలువ పెరిగింది కదా అని ఉన్న భూముల అమ్ముకొని హైదరాబాద్లో బంగ్లాలు కొంటున్నారు.పుట్టిన పిల్లలను డిగ్రీలు పేజీలు చదివిస్తే వారు జాబ్ కి పరిమితం అవుతున్నారు.ఇదంతా చూస్తుంటే రానున్న రోజుల్లో వ్యవసాయం ఉంటుందా లేదా అనే అనుమానాలు పలువురులో వ్యక్తం అవుతున్నాయి. ఉపక ప్రభుత్వాల స్వార్థం కోసం ప్రభుత్వ భూమి అంటూ పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ హైదరాబాద్ కు 30 కిలోమీటర్ల దూరంలో పరిశ్రమలు స్థాపిస్తున్నారు. త్రిబుల్ ఆర్ రోడ్డు లోపల ఎక్కడ చూసినా పరిశ్రమల ఏర్పాటు కోసమే భూములు కేటాయిస్తుంది ప్రభుత్వం. ఇదంతా వింటుంటే మన తాతలే అంటున్నారు. రానున్న రోజుల్లో వ్యవసాయం అంతరించిపోతుందని వ్యవసాయం పండించే వాడు లేకపోతే ఏమి తింటారని పలువురు వాపోతున్నారు.గతంలో మహిళలు పొద్దున్నే లేచి తన సొంత పొలంలోకి వెళ్లి కలుపు తీసిన అటు వేసేవారు.కానీ ఇప్పుడు చూస్తే 9 అయ్యిందంటే చాలు చేతులు టిఫిన్ బ్యాగు పట్టుకొని పరిశ్రమల్లో పనిచేయడానికి సిద్ధమవుతున్నారు. ఇలాగా రోజు భూమిపై వ్యవసాయం చేసే వ్యక్తులు తగ్గిపోతున్నారని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఉన్న కొద్దిపాటి వ్యవసాయానికి ఆధునిక వ్యవసాయం పరికరాలు రావడంతో మనుషుల అనేవారు. పనిచేయలేకపోతున్నారు. వరి కోత మిషన్లు మొక్కజొన్న కోత మిషన్లు కంది కోత మిషన్లు ఆధునిక వ్యవసాయంతో పరకార మిషన్లు రావడంతో మానవుడు అనే వాడు సుఖాంతానికి అలవాటు పడుతున్నాడు. దీంతో భూమి విలువ పెరగడంతో భూముల అమ్ముకొని ఇంట్లో తినే తిండి కన్నా హోటల్లో తయారయ్యే కల్తీ ఫుడ్ ఎక్కువగా ఆశిస్తున్నారని తల్లూరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసినా కల్తీ అనే విషయం పెరుగుతుంది తప్ప కానీ కల్తీ తగ్గడం లేదని పలువురు వాపోతున్నారు.

## తునికి నల్ల పోచమ్మ ఆలయం భక్తుల రద్దీ





**కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 29** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ శర్మ లు అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు శ్రీ నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈ ఓ రంగా రావు ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లునూ ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకొం

* జమాతే హింద్ ప్రెసిడెంట్ మౌలానా సయ్యద్ అజహర్ మదనీ

**జహీరాబాద్, డిసెంబర్ 29( ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ న్యాల్కాల్ మండలం లోని హద్నూర్ గ్రామంలో నిర్వహించిన జనీయత్ హింద్ మహాసభలో ప్రసంగిస్తూ రాజ్యాంగం మార్చాలని వాఫ్ బిల్లు ప్రవేశ పెట్టేలా చేసే శక్తును వ్యతిరేకిస్తూ బిల్లును ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకొం అని దేశ విభజన శాంతియుత వాతావరణం ఉన్న చోట విభజన అనే కొన్ని శక్తులు పని చేస్తూ దేశాన్ని నాశనం చేస్తున్నాయి దానికి వేతిరేకిస్తూ భారత దేశం లో రాజ్యాంగం మార్చాలని చూస్తున్న వారికి వ్యతిరేకించా లని భారతదేశంలో పిట్టినం భారత దేశం మట్టిలో కలుస్తాం దేశం ఒక తాటి పైన భిన్నత్వంలో ఏకత్వంలా సెక్యులర్ గా కలిసి ఉండాలని ప్రతి ఒక్కరూ దేశ ప్రతిష్ఠ కాపాడా లని శాంతియుత వాతావరణం ఏర్పాటు ఉండాలని దేశ రక్షణ కొరకు ముందుండి పోరాటం చేయాలని కోరారు. కార్యక్రమంలో మహమ్మద్ ఫరూక్ సహాబ్ మొహమ్మద్ జమీర్, మిర్ రాజీయొద్దిన్ అలి మక్సూద్, యూనూస్, ఖిజర్ యాఫై, బాథీర్ ,షబ్బీర్ ఖాన్, ఆసిఫ్ ఖాన్, షకీల్ సమీయుద్దీన్, కలీం, ముక్తార్, తదితరులు పాల్గొన్నారు.




# ఏడుపాయల దేవస్థానం ఏ+ గ్రేడ్ గా అప్ గ్రేడ్

* త్వరలోనే దేవాలయంకు అడీషనల్ కమీషనర్ నియామకం.......
* ఏడుపాయల అభివృద్ధికి సిఎం, దేవాదాయశాఖ మంత్రి గ్రీన్ సిగ్నల్
* అడీషనల్ కమీషనర్ రాకతో అభివృద్ధికి సుస్థిర మార్గం
* ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్





**మెదక్(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల దేవస్థానం ఇకమీద ఏ+ గ్రేడ్ గా అప్ గ్రేడ్ గా కాబోతుందని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి విషయమై ఇటీవల ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రతిపాదనలు అందించామని ఇట్టి విషయమై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు స్పందించి ఏడుపాయల దేవస్థానం ను అతిత్వరలోనే ఏ+ గ్రేడ్ గా అప్ గ్రేడ్ గా తీర్చిదిద్దబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా ఏ+ గ్రేడ్ గా అప్ గ్రేడ్ అవుతే దేవాలయం కు అడీషనల్ కమీషనర్ పోస్టు ఏర్పడడంతో అడీషనల్ కమీషనర్ నియామకం అవుతారని ఆయన అన్నారు. అంతే కాకుండా అడీషనల్ కమీషనర్ ఏడుపాయల దేవస్థానం కు అవుతే అభివృద్ధి మరింత వేగవంతంగా చేసుకోవచ్చునని ఆయన అన్నారు. అడీషనల్ కమీషనర్ తో అభివృద్ధికి సుస్థిర మార్గంగా ఏర్పాటు అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# అపూర్వ కలయిక....



* ఇరవై ఐదు ఏళ్ల తర్వాత కలిసిన స్నేహితులు
* ఆత్మీయ సమ్మేళనానికి వేదికగా కేవి ఎస్ పంక్షన్ హల్

**మెదక్ (ప్రజాజ్యోతి )** చిన్ననాటి జ్ఞాపకాలు, చిలిపి చేష్టలు, కల్మషం లేని స్నేహం 25 ఏళ్ల ఎడబాటు తరువాత ఒక్కటైంది. ఇంటర్ మీడియట్ లో విడిపోయిన బాల్య మిత్రుల అపూర్వ కలయికకు కేవి ఎస్ పంక్షన్ హల్ వేదిక అయింది. మెదక్ పట్టణంలోని ఆదర్శ కళాశాల 1997-99 ఇంటర్ బ్యాచ్కు చెందిన విద్యార్థులు ఆదివారం మెదక్ జిల్లా కేంద్రం కె వి ఎస్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్ల కిందట విడిపోయి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో స్థిరపడిన బాల్య మిత్రులందరూ ఒక చోటకు చేరుకొని చిన్ననాటి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులు చేసుకుని కుటుంబ పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్య నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. కళాశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైనవని, ఆనాటి అనుభూతులు మర్చిపోలేనివని పలువురు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. ఆదర్శ కళాశాల లో ఎంపీసీ, బైపీసీ బ్యాచ్ పూర్వ విద్యా ర్థులు తొలి సారి ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకోవడం పట్ల ఆ నాటి ఆదర్శ కళాశాల మేనేజ్మెంట్ రంగచారి, సింహరెడ్డి, నరేందర్ మరియు లెక్చరర్ లు సంతృప్తి వ్యక్తం చేశారు . ఆత్మీయ సమ్మేళనంలో ప్రకాష్ ,కిషోర్ ,రాజు, వేములు, శ్రీనివాస్,శ్రీధర్ ,గీతా, రూపా ,సరిత ,సరిత గౌడ్, మాలతి ,రాజశేఖర్ రెడ్డి, నాగిరెడ్డి ,ప్రకభాకర్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల కురుమలను ఎస్టిలో చేర్చేందుకు పార్లమెంట్లో ప్రస్తావిస్తా

* కర్ణాటక రాష్ట్రం మాదిరిగానే మన రాష్ట్రంలో కూడా కురుమలను ఎస్టిలో చేర్చేందుకు ప్రభుత్వంతో మాట్లాడతా
* జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కర్



**నారాయణఖేడ్:** గొల్ల కురుమలను ఎస్టీ జాబితాలో చేసేందుకు పార్లమెంట్లో ప్రస్తావిస్తానని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కర్ అన్నారు.ఆదివారం పట్టణంలోని బొమ్ గోండేశ్వర రెండో వార్షికోత్సవం పురస్కరించుకొని పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గొల్ల కురుమల ఆరాధ్య దైవం బొమ్ గోండేశ్వర అని వారి యొక్క అడుగుజాడలను ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. గొల్ల కురుమలు తమ బతుకుదెరువు కోసం ఆరు నెలలు అడువులలో ఆరు నెలల ఇంట్లో ఉంటారని వారికి ఎస్టీ జాబితాలో చేర్చడం సమ్మతమైన విషయమని వారు అన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంతో మరియు కేంద్ర ప్రభుత్వం మాట్లాడుతానని మీకు న్యాయం అయ్యే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. మరియు రానున్న ఎన్నికలలో గొల్ల కురుమలను సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ షేట్కర్, మాజీ సర్పంచ్ అప్పారావు షేట్కర్, పీసీసీ సభ్యులు కర్నే శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కిష్టయ్య మాస్టర్, గొల్ల కురుమ అధ్యక్షులు ప్రభాకర్, నరేష్ యాదవ్, సంజీవ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి జ్ఞాపకాలు... ఆత్మీయ పలకరింపులు



* ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
* సంబరంగా సాగిన వేడుకలు

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకొని పదిహేనేళ్ల జీవిత ప్రయాణం తర్వాత 2008-09 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఆదివారం కలుసుకొని ఆత్మీయ పలకరింపులు, ఆనందోత్సాహాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. 10 వ తరగతి పూర్తి చేసి 15 ఏళ్లయినా సందర్భంగా సంబరాలు చేసుకొని విద్య నేర్పిన గురువులకి సన్మానం చేసి గౌరవించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు గాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకట కృష్ణ శర్మ, గోనె రమేశ్ లు మాట్లాడుతూ.. 15 సంవత్సరాల తర్వాత తమను పిలిచి నాటి జ్ఞాపకాలను గుర్తు చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడంలో చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు విద్యాబోధన చేసి వారిని సన్మార్గంలో నడిపించడానికి కృషి చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు అందరూ కలిసి తమ గురువులను గౌరవించి శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు. పూర్వ విద్యార్థులు దాదాపు 15 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో చేసిన చిలిపి అల్లరి పనులను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహబూబ్ అలీ, విజయ భాస్కర్, మానయ్య, చంద్ర శేఖర్, బాల ప్రసాద్, విజయ భాస్కర్, బాల శ్రీను, కిషన్, రహీం, పూలమ్మ, ఉమా రాణి, అనిత, అరుణోదయ తో పాటు సుమారు100 మంది కి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా బండ మల్లన్న కళ్యాణ మహోత్సవం



**ప్రజా జ్యోతి, అక్బరుపేట/భూంపల్లి** కోరిన కోర్కెలు తీర్చే కోర మీసాల బండ మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన మల్లన్న కళ్యాణం అక్బరుపేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామ శివారులోని బండ మల్లన్న ఆలయం వద్ద ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయం ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై భ్రమరాంబిక దేవి, పద్మాలదేవి, రత్నాంగి దేవి, బలిజ మేడలాదేవి, కేతలాదేవిని మల్లన్న కళ్యాణం చేసుకొగా, వధువుల తరపున మహాదేవుని వంశస్థులు కన్యాదానం చేయగా వరుడి తరపున పడిగన్నగారి వంశస్తులు కన్యాదానం స్వీకరించారు. ఒగ్గు పూజారి జంగం కొమురయ్య మంత్రోచ్చారణతో కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.ఆలయ కమిటీ ఛైర్మన్ లింగాల వెంకట్ రెడ్డి తరుపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అర్చకులు సమర్పించారు. కళ్యాణ మహోత్సవంలో వీరారెడ్డిపల్లి గ్రామ పెద్దలు,కమిటీ మెంబర్లు హాజరు అయ్యారు. కన్నుల పండుగగా జరిగిన మల్లన్న కల్యాణం తిలకించడానికి భక్తులు, శివసత్తులు బారులు తీరారు. మల్లన్న శరణు అంటూ జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కాసర్ల గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బ్యారం నర్సింలు,కోశాధికారి మహంకాళి బాలకృష్ణ , కార్యదర్శి చిన్నారమని నర్సయ్యా , సంయుక్త కార్యదర్శి జంగం వెంకటి,ఆలయ సలహా దారులు వంజరి నర్సింలు,ప్రచార కమిటీ సభ్యులు రెడ్డిపల్లి ప్రవీణ్ రెడ్డ, ఆలయ కమిటీ మెంబర్లు జంగం ఎల్లయ్య, ఈరమైన నర్సింలు,దొమ్మట రాములు, బైకరి నర్సింలు, బైండ్ల ఎల్లేషం,క్యాసర్ల రాజు, తోడంగల పోషయ్య, బైకరి వేణు,గొల్ల రాజు, నర్రావుల గొల్ల స్వామి,అగుళ్ల రవి,బైకరి కనకయ్య,భక్తులు బాల మల్లేశం గౌడ్, చాట్ల పల్లి బాల గౌడ్,భూమ్ రెడ్డి, కడవెరుగు రమేష్,బాల్ రెడ్డి,దొడ్డ రెడ్డి,ఎల్లేషం,గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాలతో స్నేహం పెరుగుతుంది

* క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎస్ ఐ నరేష్



**జహీరాబాద్, డిసెంబర్ 29( ప్రజా జ్యోతిన్యూస్ )** నియోజకవర్గంలో క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు పెరుగుతాయని ఝరాసంగం ఎస్ఐ నరేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని ఝరాసంగంలో కమల్ పల్లి హనుమన్న పాటిల్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను చిలపల్లి మాజీ ఎంపిటిసి హపీజ్ ఝరాసంగం మాజీ సర్పంచ్ జగదీశ్వర్ హనుమన్న పాటిల్ తనయుడు విజయ్ పాటిల్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసము తో పాటు శారీర దారుఢ్యం పెరుగు తుందన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వా హకులు సద్దాం, జావీద్, ఇసాం కాజాలను అభినందించారు. మొదటి రోజు సింగీతం ఝరాసంఘం జట్టుల క్రీడాకారులు పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఏజాజ్ బాబా నాయకులు నర్సింలు శేఖర్ రెడ్డి మాణిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

* డిబిఎఫ్ జిల్లా నాయకులు భీమ్ శేఖర్



**చిన్నకోడూర్ ,డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమాన్ని డిబిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిధి సికింద్లాపూర్ గ్రామంలోని దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచార ఉద్యమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా నాయకులు భీమ్ శేఖర్ మాట్లాడుతూ ప్రతి మనిషికి స్వేచ్ఛ, సమానత్వం సోదరభావం, విద్య, ఉపాధి, సమస్త రంగాలలో సమన్యాయన్ని, సమానత్వాన్ని రాజ్యాంగంఅందించిదన్నారు.భారత రాజ్యాంగం తోనే అనేక హక్కులు కలిగి ఉన్నామన్నారు.ప్రపంచ మేధావి అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నది తప్పకుండ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు మోహన్, రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఉపాధ్యాయుడిపై దాడి చెసిన అయ్యప్ప స్వాములపై చర్యలు తీసుకోవాలి

డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

**రాయపోల్ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి** దళిత ప్రధానొపాధ్యాయుడిపై దాడి చెసిన అయ్యప్ప స్వాముల పై చర్యలు తీసుకొవాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు డిమాండ్ చేశారు. ఆదివారం గజ్వేల్ విలేకరులకు సమావేశంలో బ్యాగరి వేణు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న రాములు సార్ పాఠాలు బొధిస్తున్న సందర్భంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న అయ్యప్ప మాల వెసుకున్న విద్యార్థికి కాలు తాకిననదె సాకుతో అయ్యప్ప స్వాములు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడి పై దాడి చెసి పిల్లవాడి కాళ్ళు మొక్కించడం హేయమైన చర్య అన్నారు. అయ్యప్ప స్వాముల ముసుగులో పథకం ప్రకారం దాడి చెసిన వారి పై కేసులు నమోదు చేయాలని వేణు డిమాండ్ చేశారు. పొలీసులు సుమొటగా కేసులు నమోదు చేయాలని కోరారు,



## ఘనంగా పెళ్లి రోజులు జరుపుకున్న రాగాల ఆనంద్ కుమార్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం కట్ట మైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి



పుట్టినరోజు మరియు పెళ్లిరోజును సతి సమేతంగా కుటుంబ సభ్యులతో ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ కట్ట మైసమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా రాష్ట్ర ప్రజల తో పాటు తమ కుటుంబానికి ఉండాలని వేడుకున్నానని అన్నారు. అదేవిధంగా మిత్రులు శ్రేయోభిలాషులు చాలామంది తన నివాసానికి వచ్చి మంచి మనసుతో తనను తన కుటుంబాన్ని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తండ్రి శ్రీరాములు, తల్లి పుష్పావతి, తమ్ముడు అజయ్ కుమార్, మరదలు ఉష తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా వడ్డెర సంఘం యూత్ అధ్యక్షులుగా మురళి

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి)

వడ్డెర సంఘం మేడ్చల్ జిల్లా యూత్ అధ్యక్షునిగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దేవేందర్



నగర్ కు చెందిన మురళి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం జాతీయ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ వడ్డెర సంఘం రాష్ట్ర ,జాతీయ నాయకత్వం తనకు అప్పచెప్పిన బాధ్యతలను నెరవేరుస్తానని అన్నారు. మేడ్చల్ జిల్లా యూత్ అధ్యక్షునిగా జిల్లాలో వడ్డెర సంఘం నాయకులను సభ్యులను ఏకతాటిపై నడిపించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు గుంజ శ్రీనివాస్ , నగేష్ , సంఘం నాయకులు, సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల,పేద ప్రజల పక్షపాతి పీజేఆర్

### సూపర్ మ్యాక్స్ పరిశ్రమ ఆవరణలో పిజెఆర్ 17వ వర్ధంతి వేడుకలు..

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి )

కార్మికుల,పేద ప్రజల పక్షపాతి మాజీ మంత్రి,ఐఎన్టీయూసీ అగ్రనేత పి.జనార్దన్ రెడ్డి ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోని వారి అడుగుజాడల్లో నడుద్దామని కార్మికులు అన్నారు. ఈ



మేరకు పిజెఆర్ 17 వ వర్ధంతి పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,జీడిమెట్ల పారిశ్రామికవాడలో గల సూపర్ మ్యాక్స్ పరిశ్రమ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి కార్మిక నాయకులతోపాటు,కార్మికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు,కార్మికులు మాట్లాడుతూ సాధారణ కార్మికుడి నుండి కార్మిక నాయకుడిగా,కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక నాయకుడిగా,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా,సిఎల్పి నాయకులుగా ఎదిగి పేద ప్రజల,కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్మిక యూనియన్ల అగ్ర నేతలు పి.జే.ఆర్,నాయిని నర్సింహా రెడ్డి లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని,వారు లేని లోటు తీర్చలేనిదని ఆవేదన వ్యక్తపరిచారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్దదైన ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఐదుసార్లు శాసనసభ్యులుగా ఎన్నికై చరిత్ర సృష్టించారన్నారు. చివరి వరకు కార్మికులకు, పేదప్రజలకు సేవ చేయడంలో ముందు ఉండేవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపర్ మాక్స్ కంపెనీ నాయకులు సురేష్,ఈశ్వర్ రెడ్డి,రాంచంద్రారెడ్డి,రాజు,గోపాల్ రెడ్డి,నాయుడు, దయాకర్,గణనాథ్,జనార్దన్,సూర్య నారాయణ,సి.ఎచ్.శ్రీనివాస్,చంద్రశేఖర్,కార్మిక సోదర,సోదరిమణులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ బండ పీజేఆర్ నగర్ లో స్థానిక సమస్యలపై పర్యటించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ లో డ్రైనేజీ వాటర్, మంజీర వాటర్ పొంగి రోడ్ల మీదకు వచ్చి సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకొని వచ్చారు. కార్పొరేటర్ కాలనీ లో పర్యటించి డ్రైనేజీ సమస్య గురించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇండ్లలోని మంజీరా వాటర్ పైప్ లైన్లకు ఆన్ ఆఫ్ లివర్ అమర్చి త్రాగునీరు వృధాగా పోకుండా చూడాలని కాలనీ వాసులకు దొడ్ల వెంకటేష్ గౌడ్ సూచించారు. కార్యక్రమంలో భాస్కర్, షౌకత్ అలీ మున్నా, అగ్రవాసు, రవీందర్, ప్రభాకర్, అజామ్ తదితరులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి పథకం మహిళలలో ఆత్మస్థైర్యాన్ని నింపింది - ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

### - నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే
### - రెండు నూతన 108 అంబులెన్స్ లను అందుబాటులో తెచ్చిన ఎమ్మెల్యే
### - 85 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందుచేత

పరిగి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):

పరిగి ఆర్టీసీ బస్టాండ్ లో నాలుగు నూతన బస్సులను





డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. పరిగి–షాద్నగర్ వయా కంకల్, పరిగి–కోస్గి, పరిగి– మహబూబ్నగర్, పరిగి– కూల్కచెర్ల – చౌడపూర్ – నవాబ్ పెట్ వరకు బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం, సుఖమయం అని అన్నారు. నూతనంగా ప్రారంభించిన 4 బస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి మహాలక్ష్మి పథకం ద్వార మహిళలలో ఆత్మస్థైర్యాన్ని నింపింది కాంగ్రెస్ పార్టీ అని అదేవిధంగా పరిగి డిపో నుండి 29 కోట్ల రూపాయలను మహిళల ఉచిత టికెట్లకు ఇప్పటివరకు ప్రభుత్వం చెల్లించిందని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు చేయూత అందిస్తున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వము అని ఎమ్మెల్యే టిఆర్ఆర్ తెలిపారు. అన్ని గ్రామాలకు, తండాలకు రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన వసతులు కల్పించడం కోసం బీటి రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు. పరిగి షాద్ నగర్, పరిగి –నస్కల్ – వికారాబాద్ రోడ్లు నాలుగు లేన్ల రోడ్లు మంజూరు అయ్యయ్యని తెలిపారు. ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంమని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా పరిగి మండలానికి సంబంధించిన 85 మంది లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన అందిస్తున్నామని తెలిపారు.. పేదల సంక్షేమము అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారాక్ సహాయం పేద కుటుంబాలను ఆదుకోవాలని లక్ష్యంగా పథకాన్ని అందిస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో పరిగి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ఉంచడమే లక్ష్యంగా పని చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో, పరిగి డియం పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి కల్కచెర్ల మార్కెట్ కమిటీ చైర్మన్, ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, జనరల్ సెక్రటరీ హనుమంతు ముదిరాజ్ మండల అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, విజయ్ కుమార్ రెడ్డి, అశోక్ కుమార్ వైస్ ఛైర్మెన్, అన్నెం ఆంజనేయులు,చిన్న నర్సింలు, అక్బర్, సర్వర్, కాన్సిలర్లు శ్రీనివాస్, యెజాజ్, మల్లేష్, పెంటయ్య, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలలో కరన్ కోట్ పోలీస్ స్టేషన్ సక్సెస్

### -ఏడాదికాలంగా 290 కేసులు నమోదు
### -అత్యధికంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులే
### -వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి

తాండూర్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి:–

శాంతిభద్రతల విషయంలో సక్సెస్ అయ్యామనే సంకేతాలు తాండూర్ మండలం కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కనిపిస్తున్నాయి. 2024






సంవత్సరంలో నమోదైన కేసుల వివరాలను ఆదివారం రోజు మీడియాకు తెలియజేశారు. ఏడాదికాలంగా వివిధ కేసులను పరిశీలించిన ఎస్సై విఠల్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశానుసారం శాంతిభద్రతల విషయంలో సక్సెస్ అవడానికి ప్రజలసహకారం ఉందన్నారు.

కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 సంవత్సరానికి గాను 290 కేసులు నమోదైనట్లు కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన 19 దొంగతనం కేసులలో రూ 14 లక్షల అరవై నాలుగు వేల నగదును దోచుకెల్లారని చెప్పారు. దొంగతనం కేసులను నమోదు చేసుకున్న అనంతరం నేరస్తుల నుండి రూ 10 లక్షల 17వేల నగదు ను రికవరీ చేయగలిగామన్నారు. నమోదైన 19 దొంగతనం కేసులలో 70 శాతం మేరకు పురోగతి సాధించామన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల విషయంలో 20 కేసులు నమోదు అయినట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదంలో ఏడు మంది మృతి చెందగా 17 మంది గాయలకు గురైనట్లు నమోదు చేశామన్నారు. అదేవిధంగా 25 మిస్సింగ్ కేసులు నమోదు కాగా 23 కేసులను ట్రేస్ చేశామని వెల్లడించారు. 20 పేకాట కేసులు నమోదు చేశామన్నారు. ఎక్సైజ్ శాఖ పరిధిలోని 11 కేసులు సివిల్ సప్లై ఈ పాగంలో తాసిల్దార్ పరిధిలో మరో 2 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. మరో 11 కేసులు అక్రమంగా ఇసుక తరలిస్తూన్న వారిపై నమోదు చేసినట్లు చెప్పారు. అత్యధికంగా మద్యం సేవించి (డ్రంక్ అండ్ డ్రైవ్ ) వాహనాలు నడిపిన వారిపై 253 కేసులు నమోదయినట్లు చెప్పారు. బాల కార్మికులను పనులు పెట్టుకున్నందుకుగాను నాలుగు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. అధిక లోడుతో వెలిచిన వాహన ధరలపై నాన్ ఎఫ్ ఆర్ ఐ కింద 25 కేసులు నమోదు చేసినట్లు వివరించారు.

ఈనెల 31 అర్ధరాత్రి నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై సీరియస్ గా తీసుకుంటామని ఎస్సై ప్రకటించారు. పోలీస్ శాఖ అధికారుల సూచనలను పాటించి శాంతి భద్రతలకు సహకరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల యువకులు ప్రజలు నూతన సంవత్సరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం 2025 నూతన సంవత్సర కేలెండర్ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కె.పి వివేకానంద..

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి )

శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర కేలెండర్ ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, కె.పి వివేకానంద సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరిస్తూ వస్తున్నామని, క్యాలెండర్ లో తిధి, వార, నక్షత్రాలతో పాటు సామాన్యులకు నిత్యకృత్యాలైన అనేక విషయాలను క్యాలెండర్ లో పొందుపరచడం అందరికి ఎంతగానో ఉపయోగమౌతుందని అన్నారు తానీ బ్రాహ్మణులకు అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ తమ సంస్థ ఆరంభించిన నాటినుండి అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని, అనేక విషయాలతో కూడిన క్యాలెండర్ లు ముద్రించి అందరికి ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద ను వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ని కలిసి 2025 సంవత్సరం నూతన క్యాలెండర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, రామదాసు పరశురామ శర్మ, గురజాడ రంగారావు, ఉపాధ్యక్షులు శ్రీరామ శర్మ చక్రధారి, గడ్డం రాంబాబు, కార్యదర్శులు శ్రీధరాచార్యులు, న్యాయవాది కమలాకర్, జనమంచి శశికుమార్, సాయిరాం, దుర్గానాగమోహన్, చింతపట్ల వెంకటరమణాచార్యులు, శశాంకాచార్యులు, గోవర్ధన్ రావు, దివాకర్, సూర్యనారాయణ, మహేందర్ రావు తదితరులు పాల్గొన్నారు



## యెన్కెపల్లి గ్రామంలో అంగరంగ వైభోగంగా మహా పడిపూజ ఇరుముడి కార్యక్రమం

**భక్తజన సంద్రంతో అయ్యప్ప నామస్మరణ మారు మ్రోగిన యెన్కెపల్లి శివ సన్నిధానం**

**గ్రామంలో భక్తజననులతో భక్తిశ్రద్ధలతో కన్నుల పండగ అయ్యప్ప మహా పడిపూజ**

**భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు గ్రామస్తులు**

**ముదిగొండ సురేష్ యాదవ్ 41 రోజులు సొంత ఖర్చులతో అయ్యప్ప స్వాములకు సరుకులు పంపిణీ**

మొయినాబాద్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):

మొయినబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలోని అయ్యప్పస్వామి మహా పడిపూజ ఘనంగా ఈ కార్యక్రమం అమ్దాపూర్ యాదయ్య కుమారులు అమ్దాపూర్ సురేష్ .సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమం యెన్కెపల్లి గ్రామంలో భక్తజన జనులతో భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప భజన కీర్తనలతో అలరించగా స్వామియే శరణం అయ్యప్ప అంటూ పూజా అభిషేకాలతో అయ్యప్ప స్వామి నామ స్మరణ మార్మోగింది. భక్తిశ్రద్ధలతో భక్తులు వేలాదిగా పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. భక్తి భావం అలవర్చుకోవడం వల్లే శాంతియుత సమాజం







నెలకొంటుందని అయ్యప్ప స్వాముల పూజలతో సమాజానికి మేలు జరగాలని పాల్గొన్న వారంతా ఆకాంక్షించారు. అయ్యప్ప స్వాములు భక్తులు వందలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు. మహా పడిపూజలో అయ్యప్ప, భక్తజన సందోహం అశేషంగా పాల్గొన్నారు. మహా పడిపూజకి అన్నప్రసాద వితరణ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సన్నిధానం గురు స్వామి కుమ్మరి కృష్ణ గురు స్వామి. అనంతరెడ్డి గురుస్వామి. శేఖర్ గౌడ గురుస్వామి. ఆంజనేయులు ముదిరాజ్ గురు స్వామి. శ్రీశైలం యాదవ్ గురుస్వామి. సుమన్ రజాక్ గురుస్వామి. వెంకటేష్ గురుస్వామి. బిక్షపతి గురుస్వామి. మల్లేష్ యాదవ్ గురు స్వామి. మహిపాల్ యాదవ్ పేరియ స్వామి. పరమేష్ యాదవ్ స్వామి. ప్రవీణ్ యాదవ్ స్వామి. శివ యాదవ్ స్వామి. కుమ్మరి వెంకట్ స్వామి. రాజు యాదవ్ స్వామి. లడ్డు సాయి ఈ కార్యక్రమంలో తదితర అయ్యప్ప స్వాములు. గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో వైభవంగా మైసమ్మ బోనాలు

చేవెళ్ల డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండల పరిధిలోని ధర్మసాగర్ గ్రామంలో బురుజు మైసమ్మ బోనాలను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో మహిళలు అమ్మ వారికి బోనాలు సమర్పించుకున్నారు. మహిళలు బోనాలతో గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. బోనాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామస్తులు పెద్ద ఎత్తున అమ్మవారి దేవాలయం వద్దకు చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# వేతనాలకై వెతలు!

**నెలల తరబడి జీతాలు చెల్లించని వైనం**
**అగమ్యగోచరంగా మారిన జీవనం**
**ఆ కాంట్రాక్టు సంస్థకు అంత నిర్లక్ష్యమా?**
**పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యమే లేదట?**
**సమ్మె చేస్తున్న ఆ కాంట్రాక్ట్ కార్మికులు**
**వేతనాలు చెల్లించి ఆదుకోవాలని వేడుకోలు!**

**ఇల్లందు/ డిసెంబర్ 29,( ప్రజాజ్యోతి) :**
సాధారణంగా ఇంటికి పెద్ద దిక్కు ఏదో ఒక పని చేస్తే ఆ పని ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకోవడం సర్వసాధారణం. కానీ చేసిన పని దగ్గర ఏదో ఒక నెల.. రెండు నెలల జీతాలు చెల్లించకపోతేనే ఎంతో ఇబ్బందులు పడవలసి వస్తుంది. సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని క్వాలిటీ విభాగం ఐటి వింగ్ లో పనిచేసే కొంతమంది కాంట్రాక్టు కార్మికులకు ఏకంగా ఆరు నెలలకు పైగా వేతనాలు ఇవ్వకపోవడంతో వారి వేతలు వర్ణనాతీతం. దీంతో ఆ కుటుంబాల జీవనం అగమ్యగోచరంగా మారిందని స్పష్టమవుతుంది. ఇక ఆ కాంట్రాక్టు కార్మికులకు వేరే గత్యంతరం లేక సమ్మె చేస్తున్నట్లు సమాచారం. సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో క్వాలిటీ విభాగం ఐటి వింగ్ ద్వారా వాహనాలకు టోల్ గేట్స్ వద్ద జిపిఎస్/ జిపిఆర్ఎస్ సిస్టమ్ కోసం కొంతమంది కాంట్రాక్టు సిబ్బందిని హైదరాబాదుకు చెందిన నీడ్స్ అఫ్ టెక్నాలజీ అనే సంస్థకు కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది. సదరు కాంట్రాక్టు సంస్థ కార్మికుల కోసం సింగరేణి సంస్థ ప్రతినెల బిల్లులు చెల్లించినప్పటికి అవి కాంట్రాక్టు కార్మికులకు మాత్రం సుమారుగా 6 నెలల నుంచి అందడం లేదని సమాచారం. అంతేకాకుండా అసలు ఆ కాంట్రాక్టు సంస్థ సదరు కార్మికుడికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాల్సి ఉన్నప్పటికి అలా చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. దీంతో తమ కుటుంబాల జీవనం ఎలా కొనసాగించాలో అర్థం కాని పరిస్థితిలో ఉందని కాంట్రాక్టు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సింగరేణి అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కాలయాపన జరుగుతుందే తప్ప తమ సమస్య పరిష్కారం కావడం లేదని పేర్కొంటున్నారు. ఇక తమ వేతనాలు రావాలనే ఆలోచనతో సమ్మెకు పూనుకున్నట్లు తెలుస్తుంది. ఆ కాంట్రాక్టు సంస్థ కార్మికులకు రూ. 13500 చెల్లించడం జరుగుతుందని, అవి కూడా నెలల తరబడి ఇవ్వడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం చొరవ చూపి ఆ నీడ్స్ ఆఫ్ టెక్నాలజీ సంస్థ నుండి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు ఇప్పించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ విషయంపై ఇల్లందు ఏరియా డిజియం (పర్సనల్ ) జీవి. మోహన్ రావును వివరణ కోరగా క్వాలిటీ విభాగంలోని ఐటి వింగ్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు సంస్థ సక్రమంగా పనిచేయడం లేదని, దానిని బ్లాక్ లిస్టులో పెట్టాలని కార్పొరేట్ అధికారులకు లెటర్లు పంపడం జరిగిందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు నెల నెల జీతాలు చెల్లించడం లేదని తమ దృష్టికి వచ్చిందని, గతంలో ఇదే మాదిరిగా జీతాలు చెల్లించని పక్షంలో ఆ కాంట్రాక్టు సంస్థపై ఒత్తిడి తీసుకొచ్చి 6 నెలల వేతనాలు ఇప్పించడం జరిగిందన్నారు. అదేవిదంగా ప్రతి నెల 7వ తేదీన కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికి సక్రమంగా చెల్లించడం లేదని తెలిపారు. నీడ్స్ అఫ్ టెక్నాలజీ కాంట్రాక్ట్ సంస్థ సింగరేణి సంస్థకు 3 నెలలుగా బిల్స్ ఇవ్వడం లేదని, ఈ విషయంపై కార్పొరేట్ జియం (పర్సనల్) ను కలిసి సమస్యను వివరించడం జరిగిందని తెలిపారు. కార్పొరేట్ నుంచి అనుమతులు రాగానే జీతాలను చెల్లించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా 2024 నవంబర్ నెలతో నీడ్స్ అఫ్ టెక్నాలజీకి కాంట్రాక్టు రద్దు అయిందని, కార్పొరేట్ అధికారులు మరో 3 నెలలు కాంట్రాక్టును పొడిగించడం జరిగిందని పేర్కొన్నారు.

## ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు సన్మానం

ఇల్లందు/డిసెంబర్ 29, (ప్రజాజ్యోతి) :



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సెక్యూరిటీ డిపార్టుమెంట్ లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న బి. రాందాస్, కె. సుందర్, జి.వెంకటేశ్వర్లు సెక్యూరిటీ గార్డ్స్ ను ఆదివారం ఏరియా జియం వీసం కృష్ణయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ బి. రాందాస్, కె. సుందర్, జి.వెంకటేశ్వర్లులు సింగరేణి సంస్థలో సెక్యూరిటీ డిపార్టుమెంట్ లో పని చేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకిత భావంతో పనిచేసి అందరిమన్ననలను పొందారన్నారు. వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఆఫీస్ సూపరిండెంట్ రామకృష్ణ, పిట్ కార్యదర్శి దాట్ల వెంకటేశ్వర్లు, యండి. అన్వర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## లక్ష్మి చిత్రపటానికి ఘన నివాళు లర్పించిన: తాతా మధు

జూలూరుపాడు/ డిసెంబర్ 29, (ప్రజా జ్యోతి) :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ అధికార ప్రతినిధి లాకావత్ గిరిబాబు తల్లి లక్ష్మి మరణించిన సంగతి తెలుసుకొని ఎమ్మెల్సీ తాత మధు ఆదివారం జూలూరుపాడు మండల పరిధిలోని మాచినపేట తండాలోని గిరిబాబు ఇంటికి వెళ్లి లక్ష్మీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గిరిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు . తాత మధు వెంట సత్యనారాయణ, కృష్ణమూర్తి, హేమల, జవహర్లాల్ తదితరులు ఉన్నారు.

## డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే


భద్రాచలం టౌన్/ డిసెంబర్ 29(ప్రజాజ్యోతి ) :
ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్ ను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెన్షనర్ల



జీవోలు తదితర అన్ని విషయాలు ఈ డైరీలో పొందుపరిచి ఉన్నాయని, ఈ డైరీలో అనేక విషయాలు పొందుపరచడం వల్ల ప్రతి పెన్షనర్ కి ఉపయోగపడుతుందని తప్పనిసరిగా ప్రతి పెన్షనరు చేతిలో ఉంచుకోవడం ఎంతైనా అవసరం అన్నారు. అలాగే పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా మీ వెన్నంటి ఉంటానని వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ ,డివిజన్ నాయకులు సుబ్బయ్య చౌదరి, ఎస్ రాజబాబు, మాదిరెడ్డి రామ్మోహనరావు, ఐలయ్య, ఐ వి సత్యనారాయణ, బి రాజు, అక్కయ్య, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరావు, వెంకటరెడ్డి, నవాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బి టైప్ క్వార్టర్స్ కు కౌన్సిలింగ్

ఇల్లందు/డిసెంబర్ 29, (ప్రజాజ్యోతి) :
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం వీసం కృష్ణయ్య ఆదేశాల



మేరకు ఆదివారం ఎస్ఓటూ జియం కార్యాలయంలో ఏరియా సింగరేణి ఉద్యోగులకు బి టైప్ క్వార్టర్స్ కోసం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో ఫ్రెష్ ఎలాట్మెంట్ బి టైప్ క్వార్టర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించడం జరిగిందని ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారీ చేయబడతాయని, అలాగే క్వార్టర్ ఎలాట్మెంట్ కమిటీ వారు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబందనలకు అనుగుణంగా క్వార్టర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, జూనియర్ అసిస్టెంట్ జి. వీరన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధుడు పీర్ సాహెబ్ కు నివాళి

పాల్వంచ/ డిసెంబర్29 (ప్రజా జ్యోతి):
పాత పాల్వంచకు చెందిన శతాధిక వృద్ధులు షేక్ పీర్ సాహెబ్ (101) మరణించారు. ఆదివారం పాత పాల్వంచ బొడ్రాయి బజార్ లోని ఆయన స్వగృహంలో ఆయన భౌతికకాయానికి రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నివాళుర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ అజ్మత్ అలీ, షేక్ యాకుబ్, షేక్ యాకుబ్ అలీ, షేక్ ఖాసీం, షేక్ నాగుల్ మీరా, షేక్ ముజాహిద్, పుప్పాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర హెూంశాఖ మంత్రి దిష్టిబొమ్మ దహనం...

దమ్మపేట/డిసెంబర్ 29(ప్రజాజ్యోతి):
మండల పరిధిలోని నాచారం గ్రామంలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా దిష్టబొమ్మను అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం దగ్ధం చేశారు. ఈ క్రమంలో ప్రముఖ స్వాతంత్ర్యోద్యమ నాయకులు, భారత రాజ్యాంగ నిర్మాతలలో ఒకరైన బడుగుల ఆరాధ్య దైవం బాబా సాహెబ్ అంబేద్కర్ పట్ల కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం పై దేశద్రోహం,రాజ్యాంగ ధిక్కరణ కేసు నమోదు చేయాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి నాయకులు అధికార మదంతో అవాకులు చవాకులు పేలండం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని, రాజకీయ ప్రయోజనం కోసం స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల పై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం బిజెపి నాయకులకు పరిపాటిగా మారిందని అఖిలపక్ష నేతలు విమర్శించారు. ఇటువంటి నాయకుల నోటికి కళ్ళెం వెయ్యాలంటే అమిత్ షా వంటి నేతల తీరును ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, వారిని రాజ్యాంగ బద్ధమైన పదవులనుంచి తొలగించాలని తెలిపారు .ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ నాయకులు యంద్రాతి అప్పారావు, పిల్లి నాయుడు, మోరంపూడి సూర్యనారాయణ, ముడుదుడ్ల రాంబాబు, ఈదల నాగేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేపకుంట్ల వెంకమ్మ, ఎల్లిన మురళి, యర్రగొర్ల రాధాకృష్ణ, సోసైటీ డైరెక్టర్ ఆంగోతు చెన్నకేశవులు, గుంజి వెంకటేశ్వరరావు, రాజులపాటి బాబు తధితరులు పాల్గొన్నారు.



## మండల మున్నూరు కాపులంతా ఐక్యంగాఉండాలి.

కారేపల్లి, డిసెంబర్ 29,ప్రజా జ్యోతి:
రాబోయే భవిష్యత్ తరాలకు అన్ని విధాలుగా అండగా ఉండడం కోసం మున్నూరుకాపులంతా కలిసికట్టుగా ఐక్యంగా ఉండాలలి అడహక్ కమిటీ సింగరేణి మండల మున్నూరు కాపు సంఘం అడహక్ కమిటీ అధ్యక్షుడు గమిడి నరసింహారావు అన్నారు.ఆదివారం సింగరేణి మండల కేంద్రంలోని ఆ సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు పగడాల మంజుల నివాసంలో మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సును కోరే మున్నూరు కాపుల సంక్షేమానికి,అభివృద్ధికి తెలంగాణ



ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరారు.మరి కొద్ది రోజులలోనే పూర్తిస్థాయి మండల కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కార్యదర్శి ముత్యాల సురేష్,కోశాధికారి వాకాటి సురేష్, కమిటీ సభ్యులు పొట్లకాయల రమేష్,తేళ్ల శ్రీనివాసరావు, కప్పెర రంగారావు,పగడాల నాగేశ్వరరావు, బండి వెంకన్న,బండి శ్రీనివాసరావు, నరసింహరావు,కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు ప్రారంభం

### నెహ్రు కప్ కు ప్రభుత్వ గుర్తింపుకు కృషి చేస్తా -తెల్లం వెంకట్రావు

భద్రాచలం టౌన్/ డిసెంబర్ 29(ప్రజాజ్యోతి ) :
భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో 29 వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతదేవీ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం లాంఛనంగా ప్రారంభమైంది. నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి అధ్యక్షతన జరిగిన టోర్నమెంట్ ప్రారంభోత్సవ వేడుకలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 29 సంవత్సరాలుగా భద్రాచలంలో నిర్వహిస్తున్న నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు పెద్ద రికార్డునే సృష్టించింది అన్నారు. తెలంగాణ ప్రభుత్వ పరంగా నెహ్రూ క్రికెట్ పోటీలకు అధికారిక గుర్తింపునకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం పేర్కొన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఇన్నాళ్లపాటు భారత తొలి ప్రధాని పేరు మీదుగా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు నిర్వహించటం అభినందనీయమని, నెహ్రూ కప్ నిర్వహకులను ఆయన ఎంతగానో ప్రశంసించారు. మున్ముందు కూడా ఈ పోటీలు నిర్వహించాలని తద్వారా ఈ ప్రాంత యువతి,యువకులు క్రికెట్ క్రీడలో రాణించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. టాయిలెట్స్, లైటింగ్, జిమ్, ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తానే చర్యలు తీసుకుంటానన్నారు. ఐటిసి బిపిఎల్ ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నెహ్రు నిర్వాహకులు అభినందనీయులన్నారు. మూడు దశాబ్దాలుగా ఈ టోర్నమెంట్ జరపటం ప్రశంసనీయమన్నారు. తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్ట్ సభ్యులు వల్లూరు పల్లి వంశీ మాట్లాడుతూ ఇటువంటి చక్కని టోర్నమెంట్ కు తమ సంస్థ అమూల్య సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. టిడిపి నాయకులు ఎస్కే అజీమ్ మాట్లాడుతూ దేశంలోనే భద్రాచలంలో జరిపే నెహ్రూ కప్ కు ఒక పెద్ద చరిత్ర ఉందని, ఈ టోర్నమెంటు భద్రాచలానికి శోభ తెచ్చింది అని అన్నారు. నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి మాట్లాడుతూ 1994 నుంచి ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, దీని విజయవంతానికి ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులతో పాటు, పట్టణంలో ఉన్నటువంటి క్రికెట్ అభిమానులు ఎంతగానో సహకరిస్తున్నారని తెలిపారు. మూడు దశాబ్దాలుగా టోర్నమెంట్ జరపటం తమకు ఎంతో ఆనందంగా ఉందని వెల్లడించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తోటమల్ల సురేష్ బాబు మాట్లాడుతూ నెహ్రూ కప్ ను ఎంతో క్రమ శిక్షణగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త బి హరిచంద్ర నాయక్, పట్టణ ప్రముఖులు చారుగుళ్ల శ్రీనివాస్, బాచినేని రామకృష్ణ, గోళ్ళ భూపతి రావు, బిల్లిపెల్లి రంగారెడ్డి, బి.వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయులు తోటమల్ల సురేష్ బాబు, ప్రముఖ కవయిత్రి చిట్టినేని లలిత, నెహ్రూకప్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాసరావు , కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కార్యనిర్వాహక సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్, విద్యాసాగర్, బాలమురళీకృష్ణ, న్యాయవాది పామరాజు తిరుమలరావు, ఉదయ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి వితరణ.

కారేపల్లి, డిసెంబర్29,ప్రజా జ్యోతి:
సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి




వీరబ్రహ్మేంద్ర స్వాములవారి దేవాలయానికి ఖమ్మం పట్టణానికి చెందిన నూతలపాటి నాగేశ్వరరావు 5016 రూపాయల నగదును కమిటీ సభ్యులకు అందజేశారు.శనివారం ఖమ్మంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి నిర్మాణానికి దేవాలయ కమిటీ సభ్యులకు ప్రముఖ పురోహితులు తిరుమల చార్యుల సమక్షంలో ఈ నగదును నాగేశ్వరరావు అందచేసినారు.ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వహణ కమిటీ సభ్యులు తుమ్మోజు రామ్మూర్తి,వేములూరి కోటా చారి,రామాచారి,గుండోజు కృష్ణయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు తక్షణమే చెల్లించాలి: తోట రామాంజనేయులు

### కార్మికులకు కనీస వేతనాన్ని అందజేయాలి: నిమ్మటూరి రామకృష్ణ

పాలేరు డిసెంబర్29 ప్రజా జ్యోతి
మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, కనీస వేతనాలను వెంటనే అందించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు వేలాది రూపాయలు కిరాణా దుకాణాల వద్ద కూరగాయలు, కోడిగుడ్లు, అప్పులు తీసుకువచ్చి పిల్లలకు వండి వడ్డించడం జరుగుతాఉన్నదని, ఈ విద్యా సంవత్సరం మొదలైన నాటి నుంచి ఇప్పటివరకు సక్రమంగా బిల్లులు చెల్లించలేదని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి రావాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేసి కార్మికుల ఖాతాలో జమ చేయాలని, ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే వారికిచ్చే అరకొర వేతనాలను కూడా గత ఎనిమిది నెలలుగా పెండింగ్ ఉన్నాయని, వీటిని కూడా జనవరి 5వ తారీఖు లోపు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి గుండె పొంగు మల్లేశం, కార్మికులు కృష్ణకుమారి, నందిని, నాగమణి, శాంతమ్మ, నెల్లూరు కోటమ్మ, నరేష్, లక్ష్మీబాయమ్మ, షేకు కాసింబి, సుగుణ, వీరమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.







## వధూవరులకు ఆశీస్సులు తెలిపిన మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం రూరల్ మండలంలో ని రాం లీలా ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన



క్రాంతి రణదేవ్,రవళి ల వివాహం కు మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాసరావు హాజరయ్యి వధూవరులకు ఆశీస్సులు తెలిపారు. నల్ల మాధుల కృష్ణ,మహేష్,విజయ్,నాగరాజు,సందీప్,దశరథం,జమ్మి వీరబాబు, ఆంజనేయులు, మంచి రమేష్,మోడీ వెంకన్న,మోడల్ రవి,నవీన్,రామచంద్ర, నాగు,వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎల్ రాయిన్ఎక్స్ పోర్ట్ తో హెచ్ఎమ్ఎ ఆగ్రో ఒప్పందం

సోమాజిగూడ,డిసెంబర్29(ప్రజాజ్యోతి) : హెచ్ఎమ్ఎ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ తన బోర్డు సమావేశంలో హెచ్డిఎఫ్సి బ్యాంక్ లిమిటెడ్హా ద్వారా కంపెనీకి అందించబడిన రూ. 1,600 మిలియన్ల క్రెడిట్ సౌకర్యాలను ఆమోదించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాజాగా, కంపెనీ ఏఎల్రాయిన్ఎక్స్ పోర్ట్ తో ఒప్పందం చేసుకుందని అన్నారు. హెచ్ఎమ్ఎ ఆగ్రో ఇండస్ట్రీస్ 1472 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో

HMA AGRO INDUSTRIES LTD. GOVERNMENT RECOGNISED STAR EXPORT HOUSE

ఆరు నగరాల్లో అత్యాధునిక తయారీ కేంద్రాలను కలిగి ఉంది. కంపెనీ 60 దేశాల్లో తన సేవలను విస్తరించింది. భారత్లో 63 ఏళ్ల అనుభవంతో, కంపెనీ ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత ఫుడ్ చైన్గా ఎదిగింది.మొత్తంగా 25,000 మంది ఉద్యోగులతో పనిచేస్తున్న హెచ్ఎమ్ఎ తన ఉత్పత్తుల నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఏపిఇడిఏ వంటి ప్రభుత్వ సంస్థల గుర్తింపు పొందిన కంపెనీ, ఎఫ్ సిసిఏఐ, ఐఎస్ఓ, హెచ్ ఏసిసిపిహోటింటి గ్లోబల్ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తుంది. హెచ్ఎమ్ఎ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ దీర్ఘకాలంలో స్థిరమైన వ్యాపార వృద్ధిని సాధించడంలో కట్టుబడి ఉందని అన్నారు.

## డాక్టర్ జీడి అంకుస్ చూపు సజీవం..

నేత్రదానంతో ఇద్దరి అంధుల జీవితాల్లో వెలుగు

కుటుంబ సభ్యులను అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు

నేత్రాలను సేకరించిన ఎల్ వి పి టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్



జమ్మికుంట, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి : జమ్మికుంట పట్టణానికి చెందిన డాక్టర్ జీడి అంకుష్ గుండె పోటుతో ఆదివారం మృతిచెందగా డాక్టర్ సన్నిహితులు కిరణ్ సమాచారం మేరకు వంగల రమేష్ , రావికంటి రాజు యోగ గురువు నరహరి అంకుస్ కుటుంబ సభ్యులకు నేత్రదానంపై వారి కుటుంబ సభ్యులకు అవగాహనకల్పించగా కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో యోగా గురువు సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి నరహరి ఆధ్వర్యంలోలి, వరంగల్ ఎల్వి ప్రసాద్ టెక్నీషియన్ రాజేంద్ర ప్రసాద్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంక్ పంపడం జరిగింది. తాను మృతి చెందిన ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన మృతుడిభార్య కటుకూరి స్వరూప, కుమారుడు సందీప్, కూతుర్లు శిల్పా, రుతీష సహకరించిన వంగల రమేష్ , గర్రెపల్లి వెంకటేశ్వర్లు చిదురాల శ్రీనివాసు, చిటికెశి శివనందయ్య, కిరణ్ కు బంధుమిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ,జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## చలిలో నిద్రిస్తున్న నిరుపేదలకు బివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ దుప్పట్లను అందజేయడం అభినందనీయం

కూకట్ పల్లి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) : రోడ్ల పైన చలో నిద్రిస్తున్న నిరుపేదలకు బివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ దుప్పట్లను అందజేయడం అభినందనీయమని బాలానగర్ ఎసిపి హనుమంతరావు అన్నారు. హెచ్ఎంటి శాతవాహన నగర్ వాకింగ్ గ్రూప్ పెద్దలు అనునిత్య సామాజిక సేవా ప్రదాత, బివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ (ఫౌండర్ అండ్ చైర్మన్) బొమ్మారెడ్డి వెంకటరెడ్డి



ఆధ్వర్యంలో ఈ చలికాలంలో హైదరాబాద్ నగరంలో ఫుట్ పాత్ మీద, విశ్రాంతి భవనాలలో, ఇతర షెల్టర్లలో చలిలో కనీసం కప్పుకోవడానికి దుప్పట్లు కూడా లేకుండా నిద్రిస్తున్నటువంటి నిరుపేదలకు ఎంతో దాతృత్వ గుణంతో శనివారం రాత్రి వెంకటరెడ్డి, వారి మిత్ర బృందం అర్ధరాత్రి వేళలో నగరమంతా తిరిగి ఆ నిరుపేదలకు దుప్పట్లు కప్పి చలికి అలమటిస్తున్న వారి పట్ల చూపిన ప్రేమాభిమానాలకు నగరంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి అతిథులుగా బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, సురేందర్ రెడ్డి, వాకింగ్ గ్రూప్ సభ్యులు రాధాకృష్ణ, వాకింగ్ గ్రూప్ ప్రెసిడెంట్ రామ్మోహన్ రావు, జగన్మోహన్ రావు, హనుమంతరావు, బి.వి.ఆర్ యూత్ ప్రెసిడెంట్ శ్యామ్, ఇతర వాకింగ్ గ్రూప్ సభ్యులు, బీవీఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా దొంతి సోమిరెడ్డి ఏకగ్రీవం

బాలానగర్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిబాలానగర్ లో రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నికలు సోమవారం జరిగాయి. ఈ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మదర్ డైరీ మాజీ డైరెక్టర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతిరి సోమిరెడ్డి ని రెడ్డి సంఘం సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధ్యక్షుడిగా ఎన్నికైన దొంతి సోమిరెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు ఈ అధ్యక్ష పదవిని కట్టబెట్టినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెడ్డి కులస్తులందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి వారి అభివృద్ధికి పాల్పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.



# అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభలో పాల్గొన్న సిహెచ్.భాస్కర్ చారి

అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 29(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాలే జగన్నాథం ఆధ్వర్యంలో కొత్తపేట్ బాబు జగ్జీవన్ రావ్ భవన్ లో అఖిల భారతీయ విశ్వకర్మ మహా సభ పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథులు వ్యవసాయానికి కమ్మరి వంట పాత్రలు చేసే కంచరి ఈ సమాజంలో అన్ని కులాలకు ఉపయోగపడే పనిముట్లు అందించే విశ్వకర్మలు అవసరం ఈ సమాజ సృష్టికర్తలు పంచదాయలు ఎంతో అవసరం అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త




ఆల్ ఇండియా అఖిలభారత విశ్వకర్మ అధ్యక్షులు వివిధ రాష్ట్రాల అధ్యక్షులు ఎంపీ ఈటల రాజేందర్,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి,కార్పొరేటర్లు రాధా ధీరథరెడ్డి,పవన్ కుమార్, అఖిలభారత విశ్వకర్మ జిల్లాల అధ్యక్షులు రాజకీయా నాయకులు అఖిల భారత విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో మన విశ్వకర్మ ముద్దు బిడ్డ

గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా భాస్కర్ చారి నూతనంగా ఎన్నికైన సందర్భంగా అఖిలభారత విశ్వకర్మ రాష్ట్ర సంఘం నుంచి సన్మానించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ భాస్కర్ చారి మాట్లాడుతూ ఒక గుడి కట్టాలంటే శిల్పి పెళ్లి మంగళసూత్రం చేయాలంటే స్వర్ణకార ఇల్లు కు వడ్రంగి విశ్వకర్మ బిడ్డ జయశంకర్ సార్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు విశ్వకర్మ బిడ్డ శ్రీకాంత్ ఆచారి ఈ సమాజానికి విశ్వకర్మలు ఎన్నో త్యాగాలు చేశారు కానీ గ్రామాలలో విశ్వకర్మలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు ఇవన్నీ గ్రహించి విశ్వకర్మలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి విశ్వకర్మలను ఆదుకోవాల్సిందిగ కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాసోజు శంకరమ్మ గంగాధర్ చారి కృష్ణ చారి లీగల్ అడ్వైజర్ భాస్కర్ చారి మునుగోడు శంకరాచారి సతీష్ చారి శ్రీనివాస్ చారి మహిళా నాయకురాలు జ్యోతి పట్నాల సావిత్రి భాగ్యలక్ష్మి అఖిల భారత విశ్వకర్మ సహోదరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

# 30 నుంచి తిరుమలలో అధ్యయనోత్సవాలు

### జనవరి 10 నుంచి 19 వరకు వైకుంఠద్వార దర్శనం
### దర్శనం టిక్కెట్లు ఉన్నవారికే అనుమతి
### 91 కేంద్రాల్లో టోకెన్ల అమ్మకం

తిరుమలలో వైకుంఠఏకాదశి కార్యక్రమాలు ఘనంగా జరుగుతాయి. 2025 జనవరి 10 వైకుంఠఏకాదశి సందర్భంగా 10 రోజుల పాటు అనగా జనవరి 10 నుంచి 19 వతేదీ వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాన్ని ఏర్పాటు చేస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఆయన భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 30వ తేదీ నుండి అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. ధనుర్మాసంలో వైకుంఠ చేయడమైనది. భక్తుల రద్దీ దృష్ట్యా వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేసిన 10 రోజులలో (జనవరి 10 నుంచి 19 వరకు) విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు.. అయితే ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తే వారికి మాత్రం శ్రీవారి దర్శనం కల్పించడం జరుగుతుంది. జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది. జనవరి 10న వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు. జనవరి 11న



ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. వైకుంఠ ద్వార దర్శనం కొరకు భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తామని తెలిపారు. ఈ టికెట్లను ( రూ. 300 .. ప్రత్యేక దర్శనం ) ఇప్పటికే ఆన్ లైన్ లో విడుదల చేశామన్నారు. ఇక శ్రీవాణి దర్శన టికెట్లు జనవరి 10న 1500, మిగిలిన 9 రోజులకు 2000 టికెట్లు మరియు గదుల కోటాను డిసెంబరు 23న ఆన్లైన్లో విడుదల చేసినట్లు డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో తెలిపారు. – ఆన్లైన్లో దర్శనం బుక్ చేసుకున్న దాతలకు రూ.300/– ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం జనవరి 8 నుండి 11వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు. మిగతారోజుల్లో దాతలు యథావిధిగా గదులు బుక్ చేసుకోవచ్చని ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్ల ద్వారా టోకెన్లు మంజూరు చేస్తారు. జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. జనవరి13 నుండి 19వ తేదీ వరకు ఏ రోజుకారోజు ముందు రోజు భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో టోకెన్లు జారీ చేస్తారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని విజ్ఞప్తిచేశారు. గోవిందమాల భక్తులు కూడా దర్శన టోకెన్లు పొంది దర్శనానికి రావాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, భైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్లో టోకెన్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో భక్తులకు ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తామని ఈవో తెలిపారు. దర్శనటోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు. చంటిపిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బంది తదితర ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు



వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం ఉంటుంది. 2025వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లు తిరుమల, తిరుపతితోపాటు చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్లోని శ్రీవారి ఆలయాలు, ముంబయి, న్యూఢిల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. ఆన్లైన్ ద్వారా కూడా క్యాలెండర్లు, డైరీలు బుక్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించారు. హిందు ధర్మ ప్రచారంలో భాగంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ రాజ్(అలహాబాద్) వద్ద 2025 జనవరి 13 నుండి ఫిబ్రవరి 26వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ప్రయాగ్రాజ్లోని భజరంగ దాస్ రోడ్డు, వాసుకీ ఆలయం ప్రక్కనే గల సెక్టారు 6 నందు శ్రీవారి ఆలయం నమూనా కోసం స్థలాన్ని కేటాయించారు. ఉత్తరాది భక్తులు శ్రీవారి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా తిరుమల తరహాలో స్వామివారి కైంకర్యాలు, ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతిరోజు ఈ నమూనా ఆలయంలో తిరుమల తరహాలో నిత్యం సుప్రభాతం నుండి ఏకాంత సేవ వరకు సేవలు నిర్వహిస్తామని . తిరుమలలో మాదిరిగానే శ్రీవారి కళ్యాణాలు జనవరి 18, 26, ఫిబ్రవరి 3, 12 తేదీలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో శ్యామలరావు తెలిపారు. నవంబరు నెలలో శ్రీవారిని 20.35 లక్షల మంది భక్తులు దర్శించుకోగా.. హుండీ ద్వారా రూ.111.30 కోట్లు ఆదాయం సమకూరింది. ఇంకా లడ్డూల ద్వారా రూ. 97.01 లక్షలు ఆదాయం వచ్చింది. 19.74 లక్షల మంది నవంబర్ నెలలో అన్నప్రసాదాన్ని స్వీకరించగా.. 7.31 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేపీ వివేకానంద గౌడ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి) డిసెంబర్ 29 నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేజ్ -1 నందు నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్ ఆవిష్కరించారు.

ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నీకోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అనే డాక్టర్ బాబాసాహెబ్





అంబేద్కర్ గారి మాటలే తనకు స్ఫూర్తి అని అన్నారు. నేడు మహిళలకు అందుతున్న రిజర్వేషన్లు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సాధ్యమైందని అన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో దూరదృష్టితో రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించగలిగామన్నారు. మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి వారికి సముచిత స్థానం కల్పించిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఇప్పటికే దాదాపు 16 మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తూ సమాజానికి పూర్తిగా నిలిచిన అంబేద్కర్ విగ్రహ దాత మేకల నాగేష్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ అవుల పావని జగన్ యాదవ్, గాజుల సుజాత, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సాంబశివారెడ్డి, బిక్షపతి, ముత్యాలు, జలగం చంద్రయ్య, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కుంటపల్లి రమేష్, అధ్యక్షులు దాసరి మల్లేష్, ఉపాధ్యక్షులు మూరకొండ మధు, ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి దాదిమాల సూరి, దేవరాయ యాదగిరి, దేవరాయ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లాలో విషాదం..

తీ మొదటిపేజీ తరువాయి..

వివరాల్లోకి వెళ్తే సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాలకుంట కాలనీలో ఏఆర్ కానిస్టేబుల్ బాలకృష్ణ ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలకలం రేపింది. భార్య మానసతో పాటు తన ఇద్దరు పిల్లలు యశ్వంత్ (11,) ఆశిరిత్ (9) పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేశారు. అనంతరం తాను రూమ్లోకి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు బాలకృష్ణ.. ఈ ఘటనలో భార్య మానసతో పాటు, ఇద్దరు పిల్లలు బయటపడ్డారు. ప్రస్తుతం ఇద్దరికీ సిద్దిపేట గవర్నమెంట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ జరుగుతుంది. కానిస్టేబుల్ బాలకృష్ణ అప్పుల బాధతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువులు తెలిపారు. ఇటీవలే కొత్త ఇల్లు కొనుగోలు చేయగా 14 లక్షల అప్పు అయ్యిందని, మిగతా అప్పులు కూడా పెద్ద మొత్తంలో ఉండటంతో ఆత్మహత్య చేసుకున్నట్లు సూసైడ్ నోట్ దొరికినట్లు సమాచారం. కాగా తనతో పాటు తన కుటుంబం మొత్తం చనిపోవాలని భావించాడు కానిస్టేబుల్ బాలకృష్ణ.. అందుకే ముందుగా పురుగుల మందు తెచ్చి తన భార్యతో పాటు, ఇద్దరు పిల్లలకు కూడా మంచినీళ్లలో పోసి ఇచ్చాడు. అయితే ఆ పురుగుల మందు పనిచేయలేదని గ్రహించిన కానిస్టేబుల్ బాలకృష్ణ ఓ రూమ్లోకి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బాలకృష్ణ ప్రస్తుతం సిరిసిల్ల జిల్లాలో ఏఆర్ కానిస్టేబుల్గా పనిచేస్తున్నాడు. బాలకృష్ణ సొంత గ్రామం సిరిసిల్ల జిల్లా లింగన్నపేట.. 17వ బెటాలియన్ చెందిన %ూ=% కానిస్టేబుల్ బాలకృష్ణ మృతిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు.. ఇక మరో కానిస్టేబుల్ కూడా ఆత్మహత్య చేసుకున్నాడు.

మెదక్ జిల్లా కొల్చారం పోలీస్ స్టేషన్ క్వాటర్స్ ఆవరణలో హెడ్ కానిస్టేబుల్ సాయి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గుంటూరు జిల్లాకు చెందిన సాయి కుమార్ కి, సంగారెడ్డి జిల్లా జోగిపేటకు చెందిన లక్ష్మితో వివాహం జరగడంతో మెదక్ జిల్లాలోని నర్సాపూర్ ప్రాంతంలో సుదీర్ఘ కాలం పనిచేయడంతో నర్సాపూర్ పట్టణంలో ఇల్లు నిర్మించుకొని గత కొన్ని సంవత్సరాలుగా నర్సాపూర్లో నివసిస్తున్నాడు. కాగా హెడ్ కానిస్టేబుల్ సాయి నర్సాపూర్లో చాలా మందికి వడ్డీకి డబ్బులు ఇచ్చేవాడు. ఈ నేపథ్యంలోనే నర్సాపూర్లో ఒక హోటల్ నడిపిస్తున్న మహిళకు,హెడ్ కానిస్టేబుల్ సాయికి పరిచయం ఏర్పడి అది కాస్తా వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈనేపథ్యంలోనే ఆ మహిళకు కూడా పెద్ద మొత్తంలో డబ్బు ఇచ్చాడని, తిరిగి తన డబ్బులు తనకు కావాలని అడగగా ఆ మహిళ భర్త, హెడ్ కానిస్టేబుల్ సాయి తమను వేధిస్తున్నాడని నర్సాపూర్ పోలీసులకు పిర్యాదు చేసినట్లు సమాచారం. దీనితో తన పరువు ఎక్కడ పోతుందో అనే అవమానంతో ఈరోజు ఉదయం వాకింగ్ వెళ్లి వచ్చి, తన ఇంట్లో వారికి ఫోన్ చేసి చెట్టుకి హెడ్ కానిస్టేబుల్ సాయి ఉరి వేసుకున్నడు.

## సోమవారమే సోమవతి అమావాస్య

హిందూ మతంలో అమావాస్య తిథికి చాలా ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. అమావాస్య తిథి రోజున స్నానం చేయడం, దానం చేయడం వల్ల పుణ్యఫలం లభిస్తుంది. ప్రతి నెలలో వచ్చే అమావాస్యకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. అమావాస్య తిథి రోజున పూర్వీకులకు తర్పణం విడవడం, పిండ ప్రదానం చేయడం ద్వారా వ్యక్తి విశేష ఫలితాలను పొందుతాడు. వేద క్యాలెండర్ ప్రకారం మార్గశిర అమావాస్య రోజున శివుడు , విష్ణువులను పూజించడంతో పాటు స్నానం చేయడం, దానం చేయడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. ఇలా చేయడం వల్ల ఇంటిలో సుఖ, శాంతి, ఐశ్వర్యం మొదలైనవి లభిస్తాయని నమ్మకం. అంతేకాదు ఎవరైనా తెలిసి తెలియక చేసిన పాపాల నుంచి ఉపశమనం లభిస్తుందని విశ్వాసం. తమిళనాట అమావాస్యను మంచిరోజుగా భావిస్తారు. పుణ్యకార్యాలు చేస్తారు. పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలకు అమావాస్యను ఎంచుకుంటారు. అమావాస్య ఆంగ్ల సంవత్సరంలో చివరి అమావాస్య కూడా అవుతుంది. ఈసారి మార్గశిర అమావాస్య సోమవారం వస్తుంది. కనుక ఈ రోజున సోమవతి అమావాస్య అని కూడా పిలుస్తారు. అయితే మార్గశిర అమావాస్య తిథి విషయంలో గందరగోళం నెలకొంది. ఈ అమావాస్య డిసెంబర్ 30న జరుపుకోవాలని కొందరు, 31న అమావాస్య జరుపుకోవాలని మరికొందరు అంటున్నారు. వైదిక క్యాలెండర్ ప్రకారం ఈసారి మార్గశిర మాస కృష్ణ పక్ష అమావాస్య తిథి డిసెంబర్ 30 తెల్లవారుజామున 4.01 గంటలకు ప్రారంభమవుతుంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967